E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 11-09-2025 (వారం) గురువారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




తెలంగాణ మీదుగా 3 హైస్పీడ్ రైలు » 2లో

జీఎస్టీ ఎఫెక్ట్.. ధరలు తగ్గించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ » 4లో



శ్రీకాంత్ క్వాలిఫ యింగ్‌లోనే.. » 4లో



బాల్యం నేర్పించింది అదే! » 5లో



## గాంధీ సరోవర్‌కు 'రక్షణ' భూములివ్వండి



- రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో ప్రాజెక్టు చేపట్టనున్నట్లు వెల్లడి

ఈకబురు , న్యూఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'గాంధీ సరోవర్'ప్రాజెక్టు కోసం రక్షణ శాఖకు చెందిన భూములను బదలాయించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువల స్ఫూర్తిని చాటేలా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు కేంద్రం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం భేటీ అయ్యారు.

98.20 ఎకరాలు కేటాయించండి

మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ'నిర్మించ తలపెట్టామని,

తరువాయి 2లో

## రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ: కేటీఆర్

ఈ-కబురు హైదరాబాద్: సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెడుతున్న తీరుకు హైకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "అక్రమ కేసులు పెట్టడం చెల్లదంటూ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పనిచేయాలని చెప్పింది.

తరువాయి 2లో



## కొనసాగుతున్న యూరియా కష్టాలు



- కెన్ల కోసం రైతుల మధ్య వాగ్వాదం
- ఓపిక నశించి రోడ్లపైకి వచ్చి ఆందోళనలు
- ఆదిలాబాద్ జిల్లాలో యూరియా కోసం రైతుల భిక్షాటన.. మంచిర్యాల జిల్లాలో రైతులకు కుర్చీలు వేసి యూరియా పంపిణీ

ఈకబురు, రాష్ట్రంలో రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్క బస్తా యూరియా దొరికినా మహాభాగ్యం అనుకుంటూ రాత్రి, పగలు క్యూలైన్లలో అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. కొన్నిచోట్ల ఓపిక నశించి ఆందోళనలకు దిగుతున్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలోని రైతు వేదిక ఎదుట బుధవారం యూరియా టోకెన్ల కోసం రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.

తరువాయి 2లో

## మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం » 3లో

- పొరుగున నేపాల్‌లో ఏం జరుగుతుందో చూడండి
- కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్య
- మనది బలీయమైన ప్రజాస్వామ్య వ్యవస్థ అంటూ కితాబు



## నేపాల్ ప్రధానిగా సుశీల?



- మధ్యంతర ప్రభుత్వ అధినేతగా నియమించాలని యువత సూచన
- రోజురోజుకీ పెరుగుతున్న మద్దతు
- మరికొన్ని పేర్లు సైతం తెరపైకి..

ఈకబురు , కాఠ్మండు: కల్లోల నేపాల్‌లో మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువతరం ఆరంభించిన పోరాటం నేపాల్ ప్రధానమంత్రి కేపీ వర్మ ఓలీ రాజీనామాకు దారితీసింది. మధ్యంతర ప్రభుత్వ అధినేతగా ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై 'జనరేషన్ జెడ్'ఆన్‌లైన్‌లో సంప్రదింపులు ప్రారంభించింది. యువత తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీల కర్కీని తాత్కాలిక ప్రధానమంత్రిగా నియమించాలని చాలామంది సూచిస్తున్నారు. యువతలో ఆమెపట్ల అమితమైన ఆదరణ కనిపిస్తోంది. తాజాగా జరిగిన వర్చువల్ సమావేశంలో 5 వేల మందికిపైగా పాల్గొన్నారు. మధ్యంతర ప్రభుత్వ అధినేతగా జస్టిస్ సుశీల కర్కీని నియమించాలన్న ప్రతిపాదనకు ఎక్కువమంది ఓటేశారు. తొలుత కాఠ్మండు నగర మేయర్ బాలెన్ షా పేరు వినిపించింది. అయనను సంప్రదించేందుకు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ అందుబాటులోకి రాలేదని జనరేషన్ జెడ్ ప్రతినిధులు చెప్పారు. మరోవైపు కర్కీకి మద్దతు రోజురోజుకీ పెరుగుతోంది.

మద్దతుగా 2,500 మంది సంతకాలు

మధ్యంతర ప్రభుత్వ పగ్గాలు చేపట్టాలంటూ సుశీల కర్కీని యువత అభ్యర్థించగా.. తనకు మద్దతుగా కనీసం వెయ్యి సంతకాలు సేకరించి, చూపించాలని ఆమె కోరినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెకు అనుకూలంగా సంతకాలు చేసినవారి సంఖ్య 2,500కు చేరినట్లు సమాచారం. మరోవైపు పోటీలో సుశీల కర్కీ ముందంజలో ఉన్నప్పటికీ మరికొన్ని పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి.

తరువాయి 2లో

## రోజుకు 54,794 పిడుగులు!



- 2024–25లో 2 కోట్లకుపైగా ఘటనలు నమోదు
- దేశంలో 5 ఏళ్లలో నాలుగురెట్లు పెరిగిన పిడుగుపాట్లు
- ప్రకృతి వైపరీత్య మరణాల్లో అధిక శాతం వీటి కారణంగానే
- క్రమంగా నగరాలకూ విస్తరిస్తున్న ముప్పు ప్రాంతాలు

ఈకబురు వర్షం పడుతోందంటే మెరుపులు, పిడుగులు పడడం సహజం. పిడుగు శబ్దం ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కిలోమీటర్ల దూరంలో పడ్డా మ[illegible]క్కనే పడినట్టు ఉంటుంది. 2024–25లో [illegible]దేశంలో ఎన్ని పిడుగులు పడ్డాయో తెలుసా? 2 కోట్లకుపైగానే! అంటే రోజుకు సగటున 54,794! 2025–26లో జూలై 30 నాటికి దేశ వ్యాప్తంగా పిడుగుల వల్ల 1,626 మంది మనుషులు, 52,367 మూగజీవాలు ప్రాణాలు కోల్పోయాయి.

ఒక డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగితే తేమ 7 శాతం పెరుగుతుంది. ఫలితంగా పిడుగులు 10–12 శాతం పెరుగుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. భారత్‌లో వేసవికాలంలో భానుడి ప్రతాపం, అలాగే అరేబియా సముద్రం, బంగాళాఖాతం వేడెక్కడం వంటివి కూడా పిడుగులకు అనువైన పరిస్థితులు సృష్టిస్తున్నాయి.

బంగాళాఖాతం సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 4 డిగ్రీలు పెరిగిందని, తూర్పు రాష్ట్రాల్లో తుపాన్లకు కారణమయ్యే తేమకు ఆజ్యం పోస్తున్నాయని క్లైమేట్ రెసీలియెంట్ అబ్జర్వింగ్ సిస్టమ్స్ ప్రమోషన్ కౌన్సిల్ (సీఆర్ఓపీసీ) వ్యవస్థాపకులు సంజయ్ శ్రీవాస్తవ వెల్లడించారు. పర్యావరణ విపత్తుల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ ఇది.

తరువాయి 2లో



## రాజీనామా చేసి.. పోటీ చేద్దాం.. గెలుపెవరిదో చూద్దాం

- కిషన్‌రెడ్డికి రాజాసింగ్ సవాల్
- ఆయన కనుసన్నల్లోనే కమిటీ ఏర్పాటు
- ఈ కమిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రతిన

ఈ-కబురు, బీజేపీ రాష్ట్ర కమిటీని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కనుసన్నల్లో వేశారని, ఈ కమిటీతో ప్రభుత్వం ఏర్పడితే తాను రాజకీయ సన్యాసం చేస్తానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యానించారు. రాజీనామా చేసి, స్వతంత్రంగా పోటి చేసి ఎవరు గెలుస్తారో చూద్దామంటూ ఆయన కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. పార్టీలో తాను ఏ పదవులూ ఆశించలేదని, అయితే పార్టీ నుంచి తనకు ఎలాంటి సహకారమూ లభించలేదన్నారు.

తరువాయి 3లో

## నేను రాజీపడని జాతీయ వాదిని



తరువాయి 2లో

ఈ-కబురు
11-09-2025
గురువారం
e-kaburu.com

మొదటి పేజీ తరువాయి

# కొనసాగుతున్న యూరియా కష్టాలు



ఈకబురు, రాష్ట్రంలో రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్క బస్తా యూరియా దొరికినా మహాభాగ్యం అనుకుంటూ రాత్రి, పగలు క్యూలైన్లలో అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. కొన్నిచోట్ల ఓపిక నశించి ఆందోళనలకు దిగుతున్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలోని రైతు వేదిక ఎదుట బుధవారం యూరియా టోకెన్ల కోసం రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొందరు రైతు వేదికలోకి చొచ్చుకెళ్లి ఫర్నీచర్ ధ్వంసం చేశారు.హనుమకొండ జిల్లా పరకాలలో టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణీ చేయకపోవడంతో వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన చేశారు.

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముఖరా(కె)లో రైతులు బుధవారం యూరియా కోసం భిక్షాటన చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో బుధవారం సాయంత్రం రైతు సాయిల్ల రాజమల్లు యూరియా బస్తా కోసం లైన్‌లో నిలబడి సొమ్మసిల్లి పడిపోయాడు. తోటి రైతులు వెంటనే రాజమల్లును ఆసుపత్రికి తరలించారు. కాగా, మంచిర్యాల జిల్లా దండేపల్లి నెల్కి వెంకటాపూర్ పీఏసీఎస్ వద్ద రైతులకు కుర్చీలు వేసి కూర్చోబెట్టి యూరియా పంపిణీ చేశారు. రెండో విడతలో పంటకు యూరియా ఎంత మోతాదులో వేయాలనే దానిపై అధికారులు అవగాహన కూడా కల్పించారు.

యూరియా బారులు

సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్‌లోని మన గ్రోమోర్ కేంద్రం వద్ద సుమారు 400 ఫీట్ల వరకు రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులు లైన్‌లో ఉంచి నిరీక్షించారు. ఈ కేంద్రానికి 666 బస్తాల యూరియా రాగా ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. -సాక్షి స్టాఫ్ ఫొటో గ్రాఫర్ సూర్యాపేట

# కాంగ్రెస్ అసమర్థత వల్లే యూరియా తిప్పలు : హరీశ్‌రావు



ఈకబురు. హైదరాబాద్: పొలాల్లో ఉండాల్సిన రైతులు కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల యూరియా కోసం రోడ్ల వెంట బారులు తీరుతున్నారని భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు విమర్శించారు. యూరియా కోసం రైతులు ఇంతగా ఇబ్బందులు పడిన పరిస్థితులు దేశ చరిత్రలో మునుపెన్నడూ లేవన్నారు. ''రాష్ట్రంలో నెలకొన్న ఈ సంక్షోభానికి నిన్న సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌లో కట్టలు తెంచుకున్న రైతుల ఆగ్రహమే నిదర్శనం. కేసీఆర్ పాలనలో సకాలంలో సరఫరా అయిన యూరియాను ఇప్పుడెందుకు చేయలేకపోతున్నారు? కేంద్రం నుంచి యూరియా తెప్పించడంలో, సరఫరాలో ఈ ప్రభుత్వానికి ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకపోవడం శోచనీయం. రాష్ట్రం నుంచి కాంగ్రెస్, భాజపా ఎంపీలుండి ఏం లాభం? ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలి'' అని హరీశ్‌రావు డిమాం

# రోజుకు 54,794 పిడుగులు!



ఈకబురు వర్షం పడుతోందంటే మెరుపులు, పిడుగులు పడడం సహజం. పిడుగు శబ్దం ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కిలోమీటర్ల దూరంలో పడ్డా మన పక్కనే పడినట్టు ఉంటుంది. 2024–25లో ఇలా మనదేశంలో ఎన్ని పిడుగులు పడ్డాయో తెలుసా? 2 కోట్లకుపైగానే! అంటే రోజుకు సగటున 54,794! 2025–26లో జూలై 30 నాటికి దేశవ్యాప్తంగా పిడుగుల వల్ల 1,626 మంది మనుషులు, 52,367 మూగజీవాలు ప్రాణాలు కోల్పోయాయి.

ఒక డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగితే తేమ 7 శాతం పెరుగుతుంది. ఫలితంగా పిడుగులు 10–12 శాతం పెరుగుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. భారత్‌లో వేసవికాలంలో భానుడి ప్రతాపం, అలాగే అరేబియా సముద్రం, బంగాళాఖాతం వేడెక్కడం వంటివి కూడా పిడుగులకు అనువైన పరిస్థితులు సృష్టిస్తున్నాయి.

బంగాళాఖాతం సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 4 డిగ్రీలు పెరిగిందని, తూర్పు రాష్ట్రాల్లో తుపాన్లకు కారణమయ్యే తేమకు ఆజ్యం పోస్తున్నాయని క్లైమేట్ రెసీలియెంట్ అబ్జర్వింగ్ సిస్టమ్స్ ప్రమోషన్ కౌన్సిల్ (సీఆర్ఓపీసీ) వ్యవస్థాపకులు సంజయ్ శ్రీవాస్తవ వెల్లడించారు. పర్యావరణ విపత్తుల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ ఇది.

46 శాతం పిడుగుపాటు మరణాలే!

ఈ ఏడాది ఏప్రిల్–జూలై మధ్య వర్షాలు, పిడుగుల కారణంగా దేశవ్యాప్తంగా 1,626 మంది మరణించారని కేంద్ర హోంశాఖ ఇటీవల రాజ్యసభలో వెల్లడించింది. 1967 నుంచి 2020 వరకు పిడుగుపాటుతో భారత్‌లో 1,01,000 మంది మరణించారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) డేటా చెబుతోంది. 2002–24 మధ్య దేశంలో వాతావరణ సంబంధ మరణాలలో దాదాపు 46 శాతం పిడుగుల వల్ల సంభవించాయని ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. ఐఎండీ, సీఆర్‌ఓపీసీ ప్రకారం 2019–20లో 51.7 లక్షల పిడుగుపాటు సంఘటనలు నమోదయ్యాయి. 2024–25లో ఈ సంఖ్య 2 కోట్లకుపైగా పెరిగింది.

ముందస్తు హెచ్చరికలు

ఐఎండీ ప్రస్తుతం 86 శాతం కచ్చితత్వంతో పిడుగులను అంచనా వేస్తోంది. పిడుగులు పడే అవకాశం ఉందని అయిదు రోజుల ముందే హెచ్చరిస్తోంది. జిల్లాల పేర్లను రెండు రోజుల ముందుగా వెల్లడిస్తోంది. ప్రమాదం సంభవించే అవకాశం ఉన్న రోజున ప్రభావిత ప్రాంతాల వివరాలతో ప్రతి మూడు గంటలకు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఐఎండీ, ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో పిడుగులు అధికంగా పడే ప్రాంతాలను సీఆర్‌ఓపీసీ గుర్తించింది.

ముప్పు నివారణ ప్రణాళికలో భాగంగా దామినీ యాప్, వాట్సాప్ గ్రూప్స్ ద్వారా పంచాయతీ నియమించిన భద్రతా సమన్వయకర్తలకు రియల్–టైమ్ హెచ్చరికలను పంపుతున్నారు. జాతీయ పిడుగుపాటు నష్టనివారణ కార్యక్రమం కింద హెచ్చరికల కోసం మైక్రోఫోన్స్, సీసీటీవీ కెమెరాలు, లౌడ్‌స్పీకర్లతో కూడిన స్మార్ట్ స్తంభాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. తాటి చెట్లను నాటడం మొదలు అనేక అవగాహన ప్రచారాలు కూడా చేపట్టారు.

పట్టణ ప్రాంతాల్లోనూ..

నగరవాసులు కమ్యూనికేషన్ సిస్టమ్స్ వంటి విద్యుదయస్కాంత మౌలిక సదుపాయాలను ఎక్కువగా వాడుతున్నారని ఇది పిడుగు ప్రమాదాన్ని పెంచుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర చెబుతున్నారు. కాంక్రీట్, తారు, గాజు వంటివి వేడిని గ్రహించి, ప్రసరింపజేయడం వల్ల కలిగే ఉష్ణ ప్రభావం నగరాలను గ్రామీణ ప్రాంతాల కంటే వేడిగా మారుస్తోందట. ఈ పరిస్థితులు పిడుగుపాట్లకు దారితీస్తున్నాయట.

విమానయాన సంస్థలకు..

వర్షాకాలంలో పిడుగుపాట్ల వల్ల ఏటా దాదాపు 2,000 విమానాలను దారి మళ్లిస్తున్నారు. దీనివల్ల విమానయాన సంస్థలకు ఏటా సుమారు రూ.300 కోట్ల నష్టం వాటిల్లుతోందట.

మొదటి పేజీ తరువాయి

# రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ: కేటీఆర్



ఈ-కబురు హైదరాబాద్: సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెడుతున్న తీరుకు హైకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "అక్రమ కేసులు పెట్టడం చెల్లదంటూ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పనిచేయాలని చెప్పింది. సోషల్ మీడియా కార్యకర్తలను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఇదొక హెచ్చరిక. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినందుకు కేసులు పెడతామంటే చెల్లదని స్పష్టమైంది. హైకోర్టు తీర్పును భారత రాష్ట్ర సమితి పక్షాన స్వాగతిస్తున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అణచివేత కార్యక్రమాలను పక్కనబెట్టాలి. కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పోరాడుతున్నవారికి భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని కేటీఆర్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# గాంధీ సరోవర్‌కు రక్షణశాఖ భూములివ్వండి



ఈకబురు , న్యూఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న 'గాంధీ సరోవర్' ప్రాజెక్టు కోసం రక్షణ శాఖకు చెందిన భూములను బదలాయించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువల స్ఫూర్తిని చాటేలా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు కేంద్రం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం భేటీ అయ్యారు.

98.20 ఎకరాలు కేటాయించండి

మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ' నిర్మించ తలపెట్టామని, ఇందుకు గాను అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, మ్యూజియం, శాంతి విగ్రహం వంటివి ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

ల్యాండ్ స్కేపింగ్, ఘాట్లు, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే వినోద ప్రదేశాలను కూడా అభివృద్ధి చేస్తామని రేవంత్ చెప్పారు. దీనిపై రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. కాగా ఈ సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ ప్రధానిగా సుశీల?



ఈకబురు , కాఠ్మండు: కల్లోల నేపాల్‌లో మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువతరం ఆరంభించిన పోరాటం నేపాల్ ప్రధానమంత్రి కేపీ వర్మ ఓలీ రాజీనామాకు దారితీసింది. మధ్యంతర ప్రభుత్వ అధినేతగా ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై 'జనరేషన్ జెడ్'ఆన్‌లైన్‌లో సంప్రదింపులు ప్రారంభించింది. యువత తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీల కర్కీని తాత్కాలిక ప్రధానమంత్రిగా నియమించాలని చాలామంది సూచిస్తున్నారు. యువతలో ఆమెపట్ల అమితమైన ఆదరణ కనిపిస్తోంది. తాజాగా జరిగిన వర్చువల్ సమావేశంలో 5 వేల మందికిపైగా పాల్గొన్నారు. మధ్యంతర ప్రభుత్వ అధినేతగా జస్టిస్ సుశీల కర్కీని నియమించాలన్న ప్రతిపాదనకు ఎక్కువమంది ఓటేశారు. తొలుత కాఠ్మండు నగర మేయర్ బాలెన్ షా పేరు వినిపించింది. అయనను సంప్రదించేందుకు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ అందుబాటులోకి రాలేదని జనరేషన్ జెడ్ ప్రతినిధులు చెప్పారు. మరోవైపు కర్కీకి మద్దతు రోజురోజుకీ పెరుగుతోంది.

మద్దతుగా 2,500 మంది సంతకాలు

మధ్యంతర ప్రభుత్వ పగ్గాలు చేపట్టాలంటూ సుశీల కర్కీని యువత అభ్యర్థించగా.. తనకు మద్దతుగా కనీసం వెయ్యి సంతకాలు సేకరించి, చూపించాలని ఆమె కోరినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెకు అనుకూలంగా సంతకాలు చేసినవారి సంఖ్య 2,500కు చేరినట్లు సమాచారం. మరోవైపు పోటీలో సుశీల కర్కీ ముందంజలో ఉన్నప్పటికీ మరికొన్ని పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి.

నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చీఫ్ కుల్మాన్ ఘీసింగ్, యువనేత సాగర్ ధాకల్, ధరణ్ సిటీ మేయర్ హర్కా సంపంగ్ పేర్లపైనా చర్చ సాగుతోంది. నేపాల్‌లోని ప్రముఖ యూట్యూబర్ రందోమ్ నేపాలీ పేరు కూడా వినిపిస్తోంది. అయితే, మధ్యంతర ప్రభుత్వాన్ని నడిపించడానికి ఎవరూ ముందుకు రాకపోతే తాను ఆలోచిస్తానని ఆయన పేర్కొన్నారు. సుశీల కర్కీ నియామకానికి పెద్ద తతంగమే ఉంటుందని సమాచారం. ఆమె తొలుత నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌ను, అనంతరం అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్‌ను కలుసుకొని మద్దతు పొందాల్సి ఉంటుందని నిపుణులు చెప్పారు.

ఎవరీ జస్టిస్ సుశీల?

నేపాల్ చరిత్రలో 72 ఏళ్ల సుశీల కర్కీకి ప్రత్యేక స్థానమే ఉంది. సుప్రీంకోర్టులో మొట్టమొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె రికార్డుకెక్కారు. భారత్‌లోని బనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకున్నారు. 1975లో పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. సుశీల కర్కీ మొదట టీచర్‌గా పనిచేశారు. 1978లో కాఠ్మండులోని త్రిభువన్ యూనివర్సిటీలో న్యాయ విద్యలో బ్యాచిలర్స్ డిగ్రీ అభ్యసించారు. 2016లో నేపాల్ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు.

అప్పటి ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ నేతృత్వంలోని రాజ్యాంగ మండలి సిపార్సు మేరకు అప్పటి అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ ఆమెను చీఫ్ జస్టిస్‌గా నియమించారు. సుశీల కర్కీ అవినీతికి దూరంగా ఉంటారని, ఎవరికీ భయపడబోరని పేరుంది. అవినీతికి పాల్పడిన మంత్రులను జైలుకు పంపిస్తూ కీలక తీర్పులిచ్చారు. 2006లో నేపాల్ రాజ్యాంగ ముసాయిదా కమిటీలో సభ్యురాలిగా సేవలందించారు. బనారస్ హిందూ యూనివర్సిటీలో చదుకున్నప్పటి రోజులను సుశీల ఇటీవలే గుర్తుచేసుకున్నారు. అక్కడ డ్యాన్స్ నేర్చుకొనే అవకాశం దక్కిందని చెప్పారు. ఆ యూనివర్సిటీలోనే తనకు ఉద్యోగం వచ్చిందని, అక్కడే పీహెచ్‌డీ పూర్తిచేసే అవకాశం వచ్చిందని అన్నారు. కానీ, విధిరాత మరోలా ఉండడంతో న్యాయమూర్తిగా మారానని తెలిపారు.

మోదీజీ కో నమస్కార్

నేపాల్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీక రించడానికి తాను సిద్ధంగా ఉన్నానని జస్టిస్ సుశీల చెప్పారు. ఆమె బుధవారం ఓ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. మధ్యంతర ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాలంటూ యువత చేసిన విజ్ఞప్తిని స్వీకరిస్తున్నానని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామని నేపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. నూతన ప్రారంభానికి శ్రీకారం చుడదామని అన్నారు.

భారత్-నేపాల్ మధ్య దశాబ్దాలుగా బలమైన సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. భారత్ అంటే తమకు ఎంతో గౌరవం, ప్రేమ అని స్పష్టంచేశారు. తమ దేశానికి భారత్ వివిధ సందర్భాల్లో ఎంతగానో సాయం అందించిందని చెప్పారు. భారతదేశ పాలకులు, నాయకులతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాని మోదీకి నమస్కారాలు తెలియజేస్తున్నానని జస్టిస్ సుశీల కర్కీ వ్యాఖ్యానించారు. మోదీజీ అంటే తనకు గౌరవ ప్రప త్తులు, ఆరాధనభావం ఉన్నట్లు వివరించారు.

# నేను రాజీపడని జాతీయవాదిని

ఈకబురు న్యూఢిల్లీ: ముంబయి, దిల్లీ: తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి. రాధాకృష్ణన్ చెప్పారు. మహారాష్ట్ర గవర్నర్‌గా ఉంటూ ఈ ఎన్నికల్లో పోటీచేసి విజేతగా నిలిచిన ఆయన బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ''ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేడ్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. పాకిస్థాన్ మాత్రం ఆపసోపాలు పడింది. మహారాష్ట్ర గవర్నర్‌గా నేనున్న సమయంలోనే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పదవులు తారుమారయ్యాయి. అయినా వారిమధ్య సుహృద్భావ సంబంధాలే ఉండటం రాజకీయ సంస్కృతికి నిదర్శనం. పరిపాలన పరంగా, రాజకీయంగా నాకెంతో నేర్పిన రాష్ట్రమిది'' అని రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

రేపు పదవీ ప్రమాణం

రాధాకృష్ణన్ చేత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం ప్రమాణం చేయించే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి బుధవారం రాధాకృష్ణన్‌ను కలిసి అభినందిం



# మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం

ఈకబురు న్యూఢిల్లీ: బలహీన ప్రజాస్వామ్య పునాదులపై నిర్మితమైన రాజ్యాలు కుప్పకూలుతున్నాయని, బలీయమైన మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నామని ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. శాసనసభల ఆమోదం పొంది తమ వద్దకు వచ్చిన బిల్లులను నిర్ణీత కాలపరిమితిలోపు గవర్నర్లు, రాష్ట్రపతి నిర్ణయాలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చింది. దీనిపై సుప్రీంకోర్టును రాష్ట్రపతి అభిప్రాయం కోరిన అంశంలో వాదోపవాదనలు జరుగుతున్న కేసు విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని రాజ్యాంగ ధర్మాసనం పైవ్యాఖ్యలు చేసింది.

''పొరుగు ప్రభావితమయ్యే అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకునేముందు సుప్రీంకోర్టును రాష్ట్రపతి సలహాలు కోరవచ్చు అని మన భారత రాజ్యాంగం ఉద్భోదిస్తోంది. ఇలాంటి సమగ్రతను సంతరించుకున్న మన రాజ్యాంగాన్ని చూసి గర్వస్తున్నాం. పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్‌లో ఇప్పుడు ఎలాంటి దారుణ పరిస్థితి ఉందో మనందరం చూస్తూనే ఉన్నాం''అని సీజేఐ గవాయ్ అన్నారు. బంగ్లాదేశ్‌లోనూ అదే పరిస్థితులు ఉన్నాయని మరో న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ గుర్తుచేశారు. ధర్మాసనంలో జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్. చందూర్కర్ సైతం సభ్యులుగా ఉన్నారు.

నేపాల్‌లో..

తమ వద్ద గడువులోపు సమగ్రస్థాయిలో రిజిస్ట్రేషన్ చేసుకోలేదన్న సాకుతో సోషల్ మీడియా యాప్‌లపై పూర్తిస్థాయి నిషేధం విధించి నేపాల్ ప్రభుత్వం విద్యార్థుల నుంచి తీవ్రస్థాయిలో ప్రతిఘటనను ఎదుర్కొంది. చివరకు ప్రధాని ఓలీ తన పాలనావైఫల్యాన్ని అంగీకరిస్తూ గద్దె దిగారు. అయినాసరే జెన్ జెడ్, ఇతర విద్యార్థి సంఘాల ఆందోళన ఆగకపోగా మరింత హింసాత్మకంగా మారి చివరకు 30 మంది ప్రాణాలను బలిగొంది. పార్లమెంట్, దేశాధ్యక్షుని కార్యాలయం, ప్రధాని నివాసం, సుప్రీంకోర్టు భవనం, ప్రధాన రాజకీయ పార్టీల హెడ్‌ఆఫీస్‌లు, సీనియర్ నేతల ఇళ్లు, మీడియా కార్యాలయాలు ఇలా దేశంలోని కీలక భవంతులన్నీ ఆందోళనకారుల తగలబెట్టారు. కొన్నింటిని ధ్వంసంచేశారు. మాజీ ప్రధాని షేర్‌బహదూర్ దేవ్‌బా ఇంటిని చుట్టుముట్టి దేవ్‌బా, భార్య అర్జు రాణాలపై దాడిచేశారు. ప్రజల ఆస్తుల విధ్వంసం యథేచ్ఛగా సాగింది.

బంగ్లాదేశ్‌లో..

భారత్‌కు తూర్పు వైపున్న మరో పొరుగు దేశం బంగ్లాదేశ్ సైతం ఉద్యమ సెగకు బలైంది. 1971 విమోచన ఉద్యమకారుల వారసులకు సివిల్‌సర్వీసెస్ ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించడంతో అక్కడి నిరుద్యోగ యువతలో ఆగ్రహం కట్టలుతెంచుకుంది. అది హఠాత్తుగా గత ఏడాది జులైలో మహోగ్రరూపం దాల్చి దేశవ్యాప్తంగా అల్లర్లు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. వంద మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వం చేతులెత్తేసింది. చివరకు దేశ మహిళా ప్రధానమంత్రి షేక్ హసీనా ప్రాణభయంతో రాజధాని ఢాకాను వీడి ఢిల్లీకి చేరుకున్నారు. అప్పట్నుంచి ఆమె ఢిల్లీలోనే తలదాచుకుంటున్నారు. నోబెల్ గ్రహీత మొహమ్మద్ యూనుస్ ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతున్నా అది సుస్థిర పాలనను అందివ్వలేక ఆపసోపాలు పడుతోంది.



# తెలంగాణ మీదుగా 3 హైస్పీడ్ రైలు

**హైదరాబాద్-అమరావతిపై ప్రతిపాదనలు**
**నేడు సీఎం రేవంత్ కీలక సమీక్ష**
**రీజనల్ రింగు రైలుపైనా చర్చ**



'రీజినల్' రోడ్డు పక్కనే నిర్మించేలా అలైన్‌మెంట్
ఈకబురు ,హైదరాబాద్ : తెలంగాణ మీదుగా మూడు హైస్పీడ్ రైలు మార్గాలు ఏర్పాటు కానున్నాయి. హైదరాబాద్‌చెన్నై, హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్‌అమరావతి హైస్పీడ్ రైలు మార్గాలను నిర్మించేందుకు కేంద్రం సిద్ధమైంది. ఇందులో హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్‌చెన్నై మార్గాలకు అలైన్‌మెంట్లు ఇప్పటికే ఖరారవగా.. హైదరాబాద్‌అమరావతి మార్గంపై కసరత్తు సాగుతోంది. వీటిపై సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించనున్నారు. ఈ సమీక్ష కోసం రైల్వే ముఖ్య ఇంజనీర్లు కూడా వచ్చినట్టు తెలిసింది. హైస్పీడ్ మార్గాలతోపాటు వికారాబాద్‌కృష్ణా, డోర్నకల్‌గద్వాల, కల్వకుర్తిమాచర్ల, రీజనల్ రింగు రైలు మార్గాలపైనా సీఎం సమావేశంలో సమీక్షించనున్నట్టు సమాచారం.

హైస్పీడ్ రైలు మార్గాలు ఇలా..
హైస్పీడ్ రైలు మార్గాల్లో హైదరాబాద్‌చెన్నై రూట్‌కు సంబంధించి మూడు అలైన్‌మెంట్లు సిద్ధం చేయగా.. తెలంగాణ పరిధిలో 67 స్టేషన్లు వచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఈ మార్గం కాజీపేట మీదుగా కాకుండా నార్కట్‌పల్లి సూర్యాపేట కోదాడ మీదుగా ఉంటుందని సమాచారం. ఇక హైదరాబాద్ బెంగళూరు రైలు మార్గాన్ని నాగపూర్‌హైదరాబాద్‌బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుకు సమాంతరంగా నిర్మించనున్నారు. దీనికి కూడా 3 రకాల అలైన్‌మెంట్లను రూపొందించగా.. తెలంగాణ పరిధిలో 45 స్టేషన్లు ఉండవచ్చని అంచనా. దీనికి తోడు ప్రతిపాదిత హైదరాబాద్‌అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుకు సమాంతరంగా హైస్పీడ్ రైలు మార్గాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. వీటన్నింటిపైనా సీఎం సమీక్షించనున్నారు.

రింగు రోడ్డు పక్కనే.. రింగు రైలు..
రీజనల్ రింగు రోడ్డు వెంట రైలు మార్గం నిర్మించాలని నిర్మించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. రీజనల్ రింగ్ రైలుగా పిలుస్తున్న ఈ మార్గాన్ని 'రీజనల్' రోడ్డుకు పక్కన సుమారు 34 కిలోమీటర్ల నుంచి 1314 కి.మీ దూరంలో సాగేలా తొలుత ప్రతిపాదించారు. కానీ ప్రయాణ మార్గాల అనుసంధానం దగ్గరగా ఉండేందుకు.. రీజనల్ రోడ్డుకు పక్కనే రైలు మార్గం నిర్మించాలని నిర్ణయించి, ప్రాథమికంగా అలైన్‌మెంట్ రూపొందించారు. దీనిపై బుధవారం కేంద్ర, రాష్ట్ర అధికారులు మరోసారి సమావేశం నిర్వహించారు. రీజనల్ రోడ్డు పక్కనే రైలు మార్గాన్ని నిర్మించేందుకు.. రోడ్డు పొడవునా 45 మీటర్ల వెడల్పుతో భూమి కావాలని రైల్వే అధికారులు కోరినట్టు తెలిసింది.

## రాజీనామా చేసి.. పోటీ చేద్దాం.. గెలుపెవరిదో చూద్దాం



ఈ-కబురు, బీజేపీ రాష్ట్ర కమిటీని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కనుసన్నల్లో వేశారని, ఈ కమిటీతో ప్రభుత్వం ఏర్పడితే తాను రాజకీయ సన్యాసం చేస్తానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యానించారు. రాజీనామా చేసి, స్వతంత్రంగా పోటి చేసి ఎవరు గెలుస్తారో చూద్దామంటూ ఆయన కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. పార్టీలో తాను ఏ పదవులూ ఆశించలేదని, అయితే పార్టీ నుంచి తనకు ఎలాంటి సహకారమూ లభించలేదన్నారు. అధ్యక్షుడు రాంచందర్‌రావును రబ్బర్ స్టాంప్‌గా మార్చారని, బీజేపీని డమ్మీ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ కుట్రలు చేశారని ఆయన చెప్పారు.

వేరే పార్టీల్లో చేరను
ఇతర పార్టీల్లో చేరనని, ఎప్పటికీ బీజేపీలోనే ఉంటానని రాజాసింగ్ స్పష్టం చేశారు. కేంద్ర పెద్దల పిలుపు కోసం ఎదురుచూస్తున్నానని, వారిని కలిసి పార్టీని నాశనం చేస్తున్నది ఎవరో చెబుతానన్నారు. పార్టీ పెద్దలు చెప్పినట్లు నడచుకుంటానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలను పరిరక్షించాలని, మతమార్పిడిలను కఠినంగా అరికట్టాలని కూటమి ప్రభుత్వానికి రాజాసింగ్ సూచించారు. హిందువుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందుతారని చెప్పారు. ముస్లింల కోసం కష్టపడినా వారు ఓట్లు వేయరని రాజాసింగ్ వ్యాఖ్యానించారు.

## సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ రద్దు



ఆందోళన చేపట్టిన విద్యార్థులు

**భగ్గుమన్న విద్యార్థి సంఘాలు - అడ్మిన్ బ్లాక్ ముందు ఆందోళన**

ఈకబురు, శేరిలింగంపల్లి : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు మరోసారి ఆందోళన బాటపట్టారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ను రద్దు చేస్తున్నట్లు వర్సిటీ యాజమాన్యం ప్రకటన విడుదల చేయడంతో పలు విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. పదవీ కాలం పూర్తికాకముందే స్టూడెంట్ యూనియన్ ను రద్దు చేయడం కుట్రపూరితమని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఈమేరకు బుధవారం వర్సిటీలోని అడ్మిన్ బ్లాక్ ముందు విద్యార్థులు ఆందోళన చేపట్టారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్టూడెంట్ యూనియన్ కోసం ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహిస్తుంటారు. గత సంవత్సరం అక్టోబరులో ఎన్నికలు జరుగగా, ప్రస్తుత స్టూడెంట్ యూనియన్ బాధ్యతలు చేపట్టింది. స్టూడెంట్ యూనియన్ పదవీకాలం మరికొన్ని రోజులు ఉండగా, వర్సిటీ తాజాగా ఎన్నికలు నిర్వహించడం కోసం ప్రస్తుత యూనియన్ ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై వర్సిటీలోని పలు విద్యార్థి సంఘాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతకొన్ని రోజుల క్రితం అన్ని విద్యార్థి సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో స్టూడెంట్ యూనియన్ ను పూర్తి కాలం పదవిలో ఉంచాలని తీర్మానించడం జరిగిందని, కానీ ఒక్క ఏబీవీపీ మాత్రం ఎన్నికలకు వెళ్లాలని చెప్పిందన్నారు. మెజారిటీ విద్యార్థి సంఘాల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా వర్సిటీ యాజమాన్యం ఏకపక్షంగా స్టూడెంట్ యూనియన్ ను రద్దు చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ కన్నుసన్నల్లో నడుస్తున్న వర్సిటీ యాజమాన్యం, వారి ఆదేశాలతోనే స్టూడెంట్ యూనియన్ పూర్తికాలం పనిచేయకుండా రద్దు చేసిందని వాపోయారు. వర్సిటీ వెల్లడించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో పలు విద్యార్థి సంఘాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



ఆందోళన చేపట్టిన విద్యార్థులు

## భరతమాత అభ్యున్నతికి అంకితమైన భాగవత్




ఈకబురు. ఇది రెండు పరస్పర విరుద్ధ స్మృతులను మనోఫలకంపైకి తెస్తుంది. 1893 సెప్టెంబరు 11న స్వామీ వివేకానంద షికాగోలో 'నా అమెరికన్ సోదర సోదరీమణులారా!' అంటూ చేసిన ప్రసంగం వేల హృదయాలను కదిలించింది. వివేకానందుడు భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని పాశ్చాత్య ప్రపంచానికి పరిచయం చేసి, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని చాటారు. ఈ తేదీతో చిరస్థాయిగా నిలిచిపోయిన మొదటి జ్ఞాపకం అదే. ఇదే సెప్టెంబరు 11న వివేకానందుడి సందేశానికి పూర్తి భిన్నంగా.. అమెరికాపై ఉగ్రదాడి జరిగి చేదు జ్ఞాపకాలు మిగిల్చింది. సెప్టెంబరు 11ను మరో కారణంతోనూ గుర్తుంచుకోవాలి. ఈరోజు.. లక్షలమంది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) కార్యకర్తలకు పరమ పూజ్యనీయుడైన సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ 75వ జన్మదినం. మరొక విశేషమేమంటే.. ఇది ఆరెస్సెస్ శతజయంతి సంవత్సరం. ఈ రెండు శుభ సందర్భాలను పురస్కరించుకుని నేను భాగవత్ జీకి శుభాభివందనలు చెబుతున్నాను.

పేదల కష్టాలపై సంపూర్ణ అవగాహన
మోహన్ భాగవత్ జీ ఆరెస్సెస్‌లో చేరిన కొత్తల్లో దేశంలో ఎమర్జెన్సీ అంధకార యుగం నడుస్తోంది. ప్రజాస్వామ్యం కోసం, దేశ ప్రగతి కోసం కట్టుబడిన వ్యక్తులందరూ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారు. మోహన్ జీతోపాటు వేలమంది సంఘ్ కార్యకర్తలు ఈ పోరాటంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. మహారాష్ట్రలో అత్యంత వెనుకబడిన విదర్భ ప్రాంతంలోని పల్లెల్లో చేపట్టిన సేవా కార్యక్రమాల వల్ల పేద, బడుగు వర్గాల కష్టనష్టాలను మోహన్ జీ పూర్తిగా ఆకళింపు చేసుకున్నారు. తర్వాత ఆయన తన అకుంఠిత దీక్ష, నిరంతర కృషి ద్వారా ఆరెస్సెస్‌లో ఉన్నత స్థానాలకు ఎదిగారు. బిహార్ పల్లెల్లో చేపట్టిన సేవాకార్యక్రమాలు ఆయనకు ప్రజల మౌలిక సమస్యలపై లోతైన అవగాహనను ఏర్పరిచాయి. 2000 సంవత్సరంలో సర్ కార్యవాహ్ పదవి చేపట్టి జటిలమైన కార్యాలను నేర్పుగా నిర్వహించారు. 2009లో సర్ సంఘ్ చాలక్‌గా ఆరెస్సెస్ అగ్రపదవి చేపట్టారు. సర్ సంఘ్ చాలక్ అంటే కేవలం సంస్థాగత కార్యక్రమాలను చక్కబెట్టే నాయకుడు మాత్రమే కాదు.. వ్యక్తిగత సుఖదుఃఖాలను పక్కనబెట్టి లక్ష్యశుద్ధితో భరతమాత కోసం మొక్కవోని దీక్షతో అహర్నిశలు శ్రమించే వ్యక్తులే ఈ పదవిని నిర్వహిస్తారు. అత్యంత బరువు బాధ్యతలతో కూడిన ఈ పదవికి మోహన్ జీ పూర్తి న్యాయం చేస్తున్నారు. తన బలాబలాలను, మేధాపటిమను, సహానుభూతితో కూడిన నాయకత్వాన్ని అంకితం చేస్తున్నారు. దేశంకన్నా మరేదీ మిన్న కాదని చాటుతున్నారు.

ఆయనొక వటవృక్షం
భారత సంస్కృతినీ, జాతి ఆత్మనూ జవజీవాలతో తొణికిసలాడేట్లు చేసే వటవృక్షం ఆరెస్సెస్. ఈ విలువలను ముందుకు తీసుకుపోవడానికి మోహన్ జీ నిత్యం, నిబద్ధతతో కృషి చేస్తున్నారు. మోహన్ జీ వ్యక్తిత్వానికి మరింత వన్నె తెచ్చే లక్షణం ఆయన మృదుభాషిత్వం. అవతలివారు చెప్పేది శ్రద్ధగా ఆలకించే లక్షణం ఆయనకుంది. ఇవి ఆయన వ్యక్తిత్వానికీ, నాయకత్వ పటిమకూ బలమైన పునాదినిస్తున్నాయి. స్వచ్ఛ భారత్, బేటీ బచావో బేటీ పఢావో వంటి ఉద్యమాలలో యావత్ ఆరెస్సెస్ కుటుంబం పూర్తి అంకిత భావంతో మమేకమయ్యేట్లు మోహన్ జీ శ్రద్ధ తీసుకోవడం ప్రశంసనీయం. సమాజ శ్రేయస్సు కోసం పంచ పరివర్తనలు సాధించాలని ఆయన పిలుపు ఇచ్చారు. సామాజిక సామరస్యం, కుటుంబ విలువల పరిరక్షణ, పర్యావరణ స్పృహ, జాతి గౌరవం, పౌర విధుల పాటింపు అనేవి పంచ పరివర్తనలు. ఇవి భారతీయులందరికీ అనుసరణీయ విలువలు. భారతదేశాన్ని బలీయంగా, సుసంపన్నంగా నిలపడానికి కావలసిన స్పష్టమైన దార్శనికత, నిర్ణయాత్మక కార్యాచరణలు మోహన్ జీలో మూర్తీభవించాయి. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ఆయన విశ్వసిస్తారు కాబట్టి ఏక్ భారత్‌శ్రేష్ఠ భారత్ అనే నినాదాన్ని మనసావాచా కర్మణా పాటిస్తారు. విధినిర్వహణలో ఎంతగా తీరికలేకుండా ఉన్నా కూడా సంగీతగానాలపై అనురక్తిని కొనసాగిస్తారు. మోహన్ జీకి అనేక వాయిద్యాలలో అభినివేశం ఉంది. ప్రసంగాల్లో, ఇతరులతో సంభాషణలలో ఆయన పఠనాసక్తి ప్రతిబింబిస్తుంది. మరికొన్ని రోజుల్లో ఆరెస్సెస్ వందవ పడిలో ప్రవేశిస్తుంది. విజయ దశమి, గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి, ఆరెస్సెస్ శతజయంత్యుత్సవం ఒకేరోజు జరగడం ఆనందదాయకం. వసుధైవ కుటుంబకం స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం భాగవత్ జీ. దీర్ఘాయుష్షుతో, చెదరని శక్తిఉత్సాహాలతో భరతమాత సేవలో ఆయన తరించాలని మనసారా కోరుకుంటున్నా.

రాజీలేని పయనం
ఆరెస్సెస్ ఆదర్శాలు, సిద్ధాంతాల విషయంలో భాగవత్ ఎన్నడూ రాజీపడకుండా అత్యంత జటిలమైన పరిణామాల మధ్య కూడా సంస్థను సమర్థంగా ముందుకు నడిపారు. యువజనులను పెద్దసంఖ్యలో ఆరెస్సెస్ వైపు ఆకర్షించారు. ఈ డిజిటల్ యుగంలోనూ తరచూ మాటామంతీ జరుపుతూ ప్రజలకు బాగా దగ్గరవుతున్నారు. యూనిఫాం మొదలుకొని శిక్షణ శిబిరాల వరకు సంస్థాగతంగా పలు మార్పులు తీసుకొచ్చి వందేళ్ల ఆరెస్సెస్ యాత్రలో రూపాంతరీకరణకు సారథి అయ్యారు. కొవిడ్ కాలంలో ఆరెస్సెస్ తరఫున సంప్రదాయ సేవా కార్యక్రమాల నిర్వహణ కష్టం కావడంతో ఆధునిక సాంకేతికతతో అడ్డంకులను అధిగమించారు. అనేక వైద్య శిబిరాలను నిర్వహించారు. వ్యక్తిగత ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజలను కాపాడటానికి వేలమంది కార్యకర్తలు బరిలో దిగారు. వారిలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు కూడా. అయినా స్వయంసేవకుల దృఢ సంకల్పం చెక్కుచెదరలేదంటే కారణం మోహన్ జీ ఇచ్చిన స్ఫూర్తి, ఉత్సాహాలే.



## డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు చార్లీ కిర్క్ హత్య

ఈకబురు. మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, కన్జర్వేటివ్ యాక్టివిస్ట్ చార్లీ కిర్క్ హత్యకు గురయ్యారు. ఉటా వ్యాలీ యూనివర్సిటీలో జరుగుతున్న కార్యక్రమంలో మాట్లాడుతుండగా ఓ దుండగుడు తుపాకీతో కాల్పులకు దిగాడు. దీంతో తీవ్రగాయాలైన చార్లీ కిర్క్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయారు. అమెరికాలో మాస్ షూటింగ్స్‌పై వర్సిటీలో చర్చా కార్యక్రమానికి చార్లీ కిర్క్ హాజరయ్యారు. ఓ టెంట్‌లో అతడు కూర్చొని ఓ విద్యార్థి ప్రశ్నకు బదులిస్తున్న సమయంలో దుండగుడు కాల్పులు జరిపాడు. దీంతో వెంటనే పోలీసులు కిర్క్‌ను ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు అధ్యక్షుడు ట్రంప్ ధ్రువీకరించారు. ఈ ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. నిందితుడు కిర్క్ మెడ భాగంలో కాల్చినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో వెంటనే కిర్క్ కుప్పకూలిపోయాడు. ఈఘటనతో అక్కడికి వచ్చిన వారు ఒక్కసారిగా భయాందోళనతో పరుగులు తీశారు.

ఇజ్రాయెల్‌పై ఆంక్షలు కోరతాం
తన సన్నిహితుడు మృతి చెందడం పట్ల అధ్యక్షుడు ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చార్లీ కిర్క్ గొప్ప వ్యక్తి అని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించారు. కిర్క్ మృతికి సంతాపంగా జాతీయ జెండాను అవనతం చేయాలని పిలుపునిచ్చారు.అమెరికాలో యువత హృదయాన్ని చార్లీ కంటే బాగా అర్థం చేసుకున్నవారు ఎవరూ చేసుకోలేరని ట్రంప్ పేర్కొన్నారు. చార్లీ కిర్క్.. 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' యూత్ ఆర్గనైజేషన్ సీఈవో, సహ వ్యవస్థాపకుడిగా ఉన్నారు. నిందితుడు తమ అదుపులోనే ఉన్నట్లు ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ పేర్కొన్నారు. ట్రంప్ సన్నిహితుడుగా పేరున్న కిర్క్ 18 ఏళ్లకే టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ ఆర్గనైజేషన్‌ను స్థాపించారు. ఉటా వ్యాలీ యూనివర్సిటీలో తన కార్యక్రమానికి ముందు అతను వ్యతిరేకత ఎదుర్కొన్నారు. కిర్క్ కార్యక్రమాన్ని రద్దు చేయాలని కోరుతూ 1000 మంది సంతకాలతో కూడిన ఓ ఫిర్యాదు యూనివర్సిటీకి అందింది. అయితే తాము భావ ప్రకటన స్వేచ్ఛకు, నిర్మాణాత్మక చర్చలకు మద్దతు ఇస్తామని, కార్యక్రమాన్ని రద్దు చేయలేమని సదరు యూనివర్సిటీ పేర్కొంది. బలీయంగా, సుసంపన్నంగా నిలపడానికి కావలసిన స్పష్టమైన దార్శనికత, నిర్ణయాత్మక కార్యాచరణలు మోహన్ జీలో మూర్తీభవించాయి. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ఆయన విశ్వసిస్తారు కాబట్టి ఏక్ భారత్‌శ్రేష్ఠ భారత్ అనే నినాదాన్ని మనసావాచా కర్మణా పాటిస్తారు. విధి నిర్వహణలో ఎంతగా తీరికలేకుండా ఉన్నా కూడా సంగీతగానాలపై అనురక్తిని కొనసాగిస్తారు. మోహన్ జీకి అనేక వాయిద్యాలలో అభినివేశం ఉంది. ప్రసంగాల్లో, ఇతరులతో సంభాషణలలో ఆయన పఠనాసక్తి ప్రతిబింబిస్తుంది. మరికొన్ని రోజుల్లో ఆరెస్సెస్ వందవ పడిలో ప్రవేశిస్తుంది. విజయ దశమి, గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి, ఆరెస్సెస్ శతజయంత్యుత్సవం ఒకేరోజు జరగడం ఆనందదాయకం. వసుధైవ కుటుంబకం స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం భాగవత్ జీ. దీర్ఘాయుష్షుతో, చెదరని శక్తిఉత్సాహాలతో భరతమాత సేవలో ఆయన తరించాలని మనసారా కోరుకుంటున్నా.రాజీలేని పయనం ఆరెస్సెస్ ఆదర్శాలు, సిద్ధాంతాల విషయంలో భాగవత్ ఎన్నడూ రాజీపడకుండా అత్యంత జటిలమైన పరిణామాల మధ్య కూడా సంస్థను సమర్థంగా ముందుకు నడిపారు. యువజనులను పెద్ద సంఖ్యలో ఆరెస్సెస్ వైపు ఆకర్షించారు. ఈ డిజిటల్ యుగంలోనూ తరచూ మాటామంతీ జరుపుతూ ప్రజలకు బాగా దగ్గరవుతున్నారు. యూనిఫాం మొదలుకొని శిక్షణ శిబిరాల వరకు సంస్థాగతంగా పలు మార్పులు తీసుకొచ్చి వందేళ్ల ఆరెస్సెస్ యాత్రలో రూపాంతరీకరణకు సారథి అయ్యారు. కొవిడ్ కాలంలో ఆరెస్సెస్ తరఫున సంప్రదాయ సేవా కార్యక్రమాల నిర్వహణ కష్టం కావడంతో ఆధునిక సాంకేతికతతో అడ్డంకులను అధిగమించారు. అనేక వైద్య శిబిరాలను నిర్వహించారు. వ్యక్తిగత ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజలను కాపాడటానికి వేలమంది కార్యకర్తలు బరిలో దిగారు. వారిలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు కూడా. అయినా స్వయంసేవకుల దృఢ సంకల్పం చెక్కుచెదరలేదంటే కారణం మోహన్ జీ ఇచ్చిన స్ఫూర్తి, ఉత్సాహాలే.
ప్రచారక్ అంటే..మోహన్ భాగవత్ కుటుంబంతో నాకు ప్రగాఢ అనుబంధం ఉంది. ఆయన తండ్రి దివంగత మధుకర్ రావు భాగవత్‌తో నేను కలసి పనిచేశాను. నా రచన జ్యోతి పుంజ్‌లో ఆయన గురించి రాశాను. న్యాయవాదిగా కూడా ఆయన జాతి నిర్మాణానికి తన శక్తియుక్తులను ధారపోశారు. గుజరాత్‌లో ఆరెస్సెస్‌ను బలోపేతం చేశారు. తన కుమారుడు మోహన్ భాగవత్ భారతదేశ పునరుజ్జీవనానికి అంకితమయ్యేలా స్ఫూర్తినిచ్చారు. మోహన్ జీ 1970లలో ప్రచారక్ అయ్యారు. ఇక్కడ ప్రచారక్ అంటే సంఘ్ ఆదర్శాలను ప్రచారం చేసే కార్యకర్త మాత్రమే కాదు.. భారతదేశ అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన దీక్షాపరుడని అర్థం. గడచిన నూరేళ్లలో వేలాది యువత తమ కుటుంబాలను వదలి ఆరెస్సెస్ ఛత్రం కింద దేశం కోసమే అహరహం శ్రమిస్తూ వచ్చారు.

## ఓట్ చోర్..గద్దీ ఛోడ్' నిరూపితమవుతోంది

ఈకబురు.రాయ్‌బరేలీ: 'ఓట్ చోర్.. గద్దీ ఛోడ్' నినాదం దేశవ్యాప్తంగా నిరూపితమవుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనిని తమ పార్టీ మరిన్ని మార్గాల్లో ప్రజల ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన లోక్‌సభ నియోజకవర్గం రాయ్‌బరేలీలో ఆయన బుధవారం నుంచి రెండు రోజుల పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ..''ఓట్ చోర్..గద్దీ ఛోడ్ (ఓటు దొంగలు..గద్దె దిగాలి) అన్న మా నినాదం దేశవ్యాప్తంగా నిరూపితమవుతోంది. దీనిని మరిన్ని విధానాల్లో పదేపదే నిరూపిస్తుంటాం'' అని రాహుల్ పేర్కొన్నారు. అలాగే డిడౌలీలో జరిగిన ఓ కార్యక్రమంలో హర్‌చంద్‌పుర్ విధాన సభ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర, కర్ణాటకల్లో ఓట్ల అవకతవకలు జరిగాయని ఆరోపించారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల తర్వాత ఓటర్ జాబితాలోకి సుమారు కోటి మంది కొత్త ఓటర్లు చేరారని..ఆ కొత్త ఓట్లన్నీ భాజపాకే వెళ్లాయన్నారు. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేనలు పొందిన ఓట్ల శాతంలో పెద్దగా మార్పులేకపోయినా.. భాజపా పొందిన ఓట్లలో గణనీయమైన మార్పు కనిపించిందని రాహుల్ పేర్కొన్నారు. నాలుగు నెలల్లో కోటి మంది కొత్త ఓటర్లు ఎలా చేరారన్నదానిపై దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేయగా ఎన్నికల సంఘం (ఈసీ) అందుకు నిరాకరించిందని తెలిపారు. ఇదే విధమైన అవకతవకలు కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్‌ల్లోనూ చోటు చేసుకున్నాయన్నారు.

## అర్బన్ కంపెనీ ఐపీఓ.. గంటల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్

దిల్లీ: యాప్ వేదికగా హోమ్ సర్వీసెస్ అందించే అర్బన్ కంపెనీ ఐపీఓకు ఊహించని రీతిలో స్పందన వచ్చింది. మంగళవారం బిడ్డింగ్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యింది. రిటైల్, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం.. మధ్యాహ్నం 12.45 గంటల సమయానికి 10,67,73,244 షేర్లకు గానూ.. 13,54,38,410 షేర్లుకు బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 1.27 రెట్ల స్పందన నమోదైంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 3.84 రెట్లు, ఎన్ఐఐ కోటా 1.67 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కేటగిరీ 20 శాతం సబ్‌స్క్రైబ్ అయ్యింది.

జీఎస్టీ ఎఫెక్ట్.. ధరలు తగ్గించిన రాయల్ ఎన్‌ఫీల్డ్

రూ.1900 కోట్లు సమీకరించేందుకు ఐపీఓకు వచ్చిన అర్బన్ కంపెనీ.. ఈనెల 12 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంటుంది. ధరల శ్రేణిని రూ.98-103గా కంపెనీ నిర్ణయించింది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.854 కోట్లు సమీకరించింది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో రూ.1428 కోట్ల విలువైన షేర్లను విక్రయిస్తుండగా.. రూ.472 కోట్ల విలువైన తాజా షేర్లను కంపెనీ జారీ చేసింది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను టెక్నాలజీ డెవలప్‌మెంట్‌కు, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు, కార్యాలయాలకు లీజు చెల్లింపులు, మార్కెటింగ్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది.

# ఐటీ, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు.. లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: భారత్ అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయన్న ట్రంప్ ప్రకటన మన మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చింది. త్వరలోనే ప్రధాని మోదీతో సంభాషించాలని అనుకుంటున్నట్లు ఆయన సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్ట్.. మదుపర్లలో ఉత్సాహం నింపింది. దీంతో ఇరుదేశాల మధ్య త్వరలో వాణిజ్యఒప్పందం కుదురుతుందన్న అంచనాలతో నేడు మన మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, ఫైనాన్షియల్ రంగాల షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది.

సెన్సెక్స్ ఉదయం 81,504.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,101.32) ముగిసింది. ఇంట్రాడేలో 81,235.42 81,643.88 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఓ దశలో 25 వేల మార్కు దాటి చివరికి 104.50 పాయింట్ల లాభంతో 24,973.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.92 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3654 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# జీఎస్టీ ఎఫెక్ట్.. ధరలు తగ్గించిన రాయల్ ఎన్‌ఫీల్డ్



రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారికి గుడ్‌న్యూస్. ఇటీవల జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో ఆ కంపెనీ 350 సీసీ మోటార్ సైకిళ్ల ధరలను తగ్గించింది. సెప్టెంబర్ 22 నుంచి సవరించిన ధరలు అమల్లోకి రానున్నాయని కంపెనీ పేర్కొంది. జీఎస్టీ ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకు బదలాయిస్తున్నట్లు వెల్లడించింది.

350 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన మోటార్ సైకిళ్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో 350సీసీ కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న మోడళ్లకు ఇకపై 40 శాతం పన్ను వర్తిస్తుంది. ఈనేపథ్యంలో ఇతర టూవీలర్ కంపెనీల్లానే రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా తన పాపులర్ మోడళ్ల ధరలు తగ్గించింది. కంపెనీ తాజా నిర్ణయంతో క్లాసిక్ 350, హంటర్ 350, మెటోర్ 350 మోడళ్ల ధరలు రూ.22 వేల వరకు తగ్గనున్నాయి. ప్రస్తుతం క్లాసిక్ 350 మోడల్ ఎక్స్‌షోరూమ్ ధర రూ.1,97,253 నుంచి 2,30,000 వరకు (వేరియంట్‌ను బట్టి) ఉంది. హంటర్ ధర రూ.1,49,900 నుంచి ప్రారంభమై రూ.1,74,655 వరకు ఉంది.

ఐఫోన్ 17 సిరీస్ ఫోన్లను లాంచ్ చేసిన యాపిల్

350 సీసీ మోడళ్లపై జీఎస్టీ తగ్గించడం వల్ల మోటార్ సైకిళ్ల ధరలు తగ్గడమే కాకుండా.. తొలిసారి బైకులను కొనుగోలు చేయాలనుకునే వారికి ప్రేరణగా నిలుస్తుందని రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి.గోవిందరాజన్ పేర్కొన్నారు. జీఎస్టీ (GST) ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో 350సీసీ కంటే అధిక సామర్థ్యం కలిగిన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోడళ్ల ధరలు పెరగనున్నాయి.

అదే బాటలో హీరో మోటోకార్ప్

జీఎస్టీ తగ్గించిన నేపథ్యంలో సెప్టెంబర్ 22 నుంచి తమ మోటార్ సైకిళ్ల ధరలు తగ్గిస్తున్నట్లు హీరో మోటోకార్ప్ తెలిపింది. వివిధ మోడళ్లపై రూ.15,743 వరకు ధర తగ్గిస్తున్నట్లు ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో పేర్కొంది. హీరో మోటోకార్ప్ స్ప్లెండర్ ప్లస్, గ్లామర్, ఎక్స్‌ట్రీమ్, జూమ్, డెస్టినీ, ప్లెజర్+ పేరుతో మోటార్ సైకిళ్లు, స్కూటర్లు విక్రయిస్తోంది. కంపెనీ తాజా నిర్ణయంతో ఆయా మోడళ్ల ధరలు తగ్గనున్నాయి. ఇప్పటికే టీవీఎస్, బజాజ్ ఆటో

# మందగమనంలో అమెరికా ఆర్థికవృద్ధి.. ద్రవ్యోల్బణంపై ఫిచ్ వార్నింగ్

అమెరికా ఆర్థికవ్యవస్థ అంతర్లీనంగా మందగమన సంకేతాలు చూపిస్తోందని ఫిచ్ రేటింగ్స్ హెచ్చరించింది. ఉద్యోగాల వృద్ధిలో క్షీణత, వినియోగంలో తగ్గుదల, అధిక సుంకాలతో పుట్టుకొస్తున్న ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు అందుకు కారణమని పేర్కొంది. తాజా ఆర్థిక డేటా ఈవిషయాన్ని ధ్రువీకరిస్తోందని తెలిపింది. 'అమెరికాలో మందగమనానికి ఆధారాలు ఇప్పుడు హార్డ్ డేటాలో కనిపిస్తున్నాయి. సెంటిమెంట్ సర్వేలలో మాత్రమే కాదు' అని ఫిచ్ చీఫ్ ఎకనామిస్టు బ్రియాన్ కౌల్టన్ పేర్కొన్నారు.

అమెరికా(USA) సుంకాల విధానంపై ఇటీవల వెలువడిన వివరణ అనిశ్చితిని తొలగించినప్పటికీ.. అత్యధిక సుంకాలు ప్రపంచ వృద్ధి రేటు, అమెరికా ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపిస్తాయని ఫిచ్ హెచ్చరించింది. అమెరికా ఆర్థికవ్యవస్థ వినిమయం తగ్గడం, ఉద్యోగాల క్షీణత, సుంకాల షాక్‌ల పరిణామాలు ఎదుర్కొంటోంది. ఇప్పటివరకు లాభాలపై పరిమితులు మాత్రమే కనిపించినప్పటికీ ఈ సంవత్సరం చివరికి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 'అధిక ద్రవ్యోల్బణం నిజ వేతన వృద్ధి రేటు తగ్గిస్తుంది. యూఎస్ వినియోగదారుల ఖర్చులపై ప్రభావం చూపిస్తుంది. 2025లో ఇప్పటికే గణనీయంగా మందగమనం కనిపిస్తోంది. ఉద్యోగాల వృద్ధి కూడా భారీగా తగ్గింది. వలసల కట్టడి ప్రభావం శ్రామికశక్తి పెరుగుదలలోనూ ప్రతిబింబిస్తోంది' అని ఫిచ్ తెలిపింది.



# అనిల్ అంబానీపై ఈడీ కొత్త కేసు




దిల్లీ/ముంబయి: రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీ కి మరో ఎదురుదెబ్బ తగిలింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన రూ.2,929.05 కోట్ల రుణ మోసం కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) డైరెక్టర్‌గా ఉన్న అనిల్ అంబానీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరో కొత్త కేసు నమోదు చేసింది. ఆయనతో పాటు పలువురు గుర్తుతెలియని ప్రభుత్వ అధికారులు, ఇతరుల పైనా కేసు నమోదు చేసింది. గత నెలలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఎస్‌బీఐ ఫిర్యాదు ప్రకారం.. పలు బ్యాంకులకు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) రూ.40,000 కోట్లకు పైగా బకాయిపడింది. 2018 గణాంకాల ప్రకారం.. ఎస్‌బీఐ ఒక్కటే రూ.2,929 కోట్లు నష్టాన్ని చవిచూసింది. 'నేరపూరిత కుట్రలో నిందితులు పాలుపంచుకున్నారు. ఆర్‌కామ్‌కు అనుకూలంగా రుణాలు పొందేందుకు ఎస్‌బీఐను తప్పుదోవ పట్టించారు. అనంతరం ఆ రుణాలను దుర్వినియోగం చేసి అవకతవకలకు పాల్పడ్డారు. రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ ద్వారా ఆర్‌కామ్ బిల్లులను తక్కువగా చూపడం, అమ్మకాల ఇన్‌వాయిస్‌పై రుణాల దుర్వినియోగం వంటివి జరిగాయి' అని సీబీఐ అధికార ప్రతినిధి వెల్లడించారు.

యూపీఐ కొత్త లావాదేవీ పరిమితులు.. రూ.5 లక్షలు ఒకేసారి కట్టేయొచ్చు..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు అనిల్ అంబానీ, రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) నష్టం కలిగించిందని ఆరోపిస్తూ.. ఇటీవల సీబీఐ రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసు నేపథ్యంలో దర్యాప్తు సంస్థ ఆయన ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించింది. ముంబయిలోని ఆర్‌కామ్ కార్యాలయం, అనిల్ అంబానీ 'సీ విండ్' ఇంట్లోనూ సోదాలు చేపట్టింది. నేరపూరిత కుట్ర, మోసం, నమ్మకద్రోహం వంటి నేరాలకు పాల్పడినందుకు అంబానీ, ఆర్‌కామ్‌పై సీబీఐ కేసు నమోదుచేసింది.

# ఫోన్ 17 సిరీస్ ఫోన్లను లాంచ్ చేసిన యాపిల్.. ఐఫోన్ ఎయిర్ ఫీచర్లు ఇవే..



ప్రపంచ వ్యాప్తంగా టెక్ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన యాపిల్ అతిపెద్ద ఈవెంట్ ముగిసింది. మంగళవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం 10.30గంటలకు) యాపిల్ పార్క్‌లో నిర్వహించిన ఈ ఈవెంట్‌లో ఐఫోన్ 17 సిరీస్ ఫోన్లను కంపెనీ లాంచ్ చేసింది. ఐఫోన్ 17, ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఫ్లాగ్‌షిప్ ఫోన్ అయిన ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌ను యాపిల్ పరిచయం చేసింది. వీటితో పాటు న్యూ జనరేషన్ ఎయిర్‌పాడ్స్ ప్రో3, స్మార్ట్ వాచ్ సిరీస్ 11, ఎస్ఈ3 వాచ్‌ను యాపిల్ విడుదల చేసింది. కొత్త ఫోన్లలో పలు ఏఐ, అధునాతన ఫీచర్లను కంపెనీ ప్రవేశపెట్టింది. లైవ్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌ను పరిచయం చేసింది. ఈ ఈవెంట్‌లో ఐఫోన్ ఎయిర్ ఫోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అత్యంత నాజూకుగా కంపెనీ దీన్ని తీసుకొచ్చింది. ఐఫోన్ 17 సిరీస్ ఫోన్ల బేస్ స్టోరేజీ 256 జీబీగా ఉంది. 17 సిరీస్ అన్ని ఫోన్లు iOS 26 ఆధారంగా పనిచేయనున్నాయి. అన్ని ఫోన్లలో 120Hz రిఫ్రెష్ రేట్, 3000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఇచ్చారు. సెరమిక్ షీల్డ్ 2 ప్రొటెక్షన్ ఇచ్చారు. గత ఐఫోన్లతో పోలిస్తే కొత్త ఫోన్లలో ఉత్తమ బ్యాటరీ బ్యాకప్ ఉండనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. 20 నిమిషాల ఛార్జింగ్‌తో 50 శాతం వరకు బ్యాటరీ నిండనున్నట్లు యాపిల్ పేర్కొంది. సెప్టెంబర్ 12 నుంచి ముందస్తు ఆర్డర్లు ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 19 నుంచి మార్కెట్‌లో అందుబాటులోకి రానున్నట్లు కంపెనీ తెలిపింది.

రూ.30 లక్షలు తగ్గిన రేంజ్ రోవర్ ధర

ఐఫోన్ 17 ఫీచర్లు, ధర ఇవే..

ఐఫోన్ 17లో 6.3 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. 3ఎన్ఎం A19 యాపిల్ సిలికాన్ చిప్ అమర్చారు. ఎక్స్‌డీఆర్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే ఇచ్చారు. వెనకవైపు రెండు 48 ఎంపీ డ్యూయల్ ఫ్యూజన్ కెమెరాలు ఇచ్చారు. గత ఫోన్లతో పోలిస్తే మూడు రెట్లు స్క్రాచ్ రెసిస్టెంట్‌గా ఈ ఫోన్ పనిచేయనుంది. లావెండర్, మిస్ట్ బ్లాక్, తెలుపు, సేజ్ రంగుల్లో ఇవి లభ్యం కానున్నాయి. భారత్‌లో ఐఫోన్ 17 256 జీబీ వేరియంట్ ధరను రూ.82,900గా నిర్ణయించారు.

ఐఫోన్ ఎయిర్ ధర, ఫీచర్లు ఇవే..

ఐఫోన్ చరిత్రలోనే తొలిసారి అత్యంత నాజూకుగా ఐఫోన్ ఎయిర్‌ను కంపెనీ పరిచయం చేసింది. 5.6 ఎంఎంతో కంపెనీ దీన్ని లాంచ్ చేసింది. ఈ ఫోన్లలో ఏ19 ప్రో చిప్‌ను అమర్చారు. వెనకవైపు కేవలం ఒకే ఒక కెమెరా 48 ఎంపీతో ఇచ్చారు. ముందువైపు 18 ఎంపీ కెమెరా అమర్చారు. ఈ ఫోన్లను ఈసిమ్‌తో తీసుకొచ్చారు. 6.5 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. అధునాతన ఏఐ ఫీచర్లు ఉన్నాయి. ఈఫోన్లను 80 శాతం రిసైకిల్ చేసిన టైటానియం పదార్థంతో తయారుచేసినట్లు కంపెనీ తెలిపింది. ఈ ఫోన్లు అత్యంత ద్యూరబుల్‌గా ఉండనున్నట్లు యాపిల్ సీఈవో టిమ్‌కుక్ పేర్కొన్నారు. యాపిల్ ఎయిర్ ఫోన్ నాలుగు రంగుల్లో తీసుకొచ్చారు. స్పేస్ బ్లాక్, క్లౌడ్ వైట్, లైట్ గోల్డ్, స్కై బ్లూ రంగుల్లో ఇవి ఉండనున్నాయి. 512GB, 1TB వేరియంట్లలో ఈ ఫోన్లు లభించనున్నాయి. ఐఫోన్ ఎయిర్ 256 జీబీ వేరియంట్ ధర రూ.1,19,900గా నిర్ణయించారు.

ఐఫోన్ 17 ప్రో, ప్రో మాక్స్ ధర, ఫీచర్లు ఇవే..

ఐఫోన్ 17 ప్రో, ప్రో మ్యాక్స్ ఔట్ ఆఫ్ ది బాక్స్ iOS 26 ఆధారంగా పనిచేయనున్నాయి. 17ప్రోలో 6.3 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఇక ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌ను బిగ్ డిస్‌ప్లేతో తీసుకొచ్చారు. 6.9 అంగుళాల డిస్‌ప్లే అమర్చారు. అల్యూమినియం బాడీతో ఈ ఫోన్లను కంపెనీ తీసుకొచ్చింది. గత ఫోన్లలో కంటే అతిపెద్ద బ్యాటరీ కెపాసిటీ ఉన్నట్లు కంపెనీ తెలిపింది. ఈ రెండు ఫోన్లలో వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్‌ను కొత్తగా తీసుకొచ్చారు. సిల్వర్, డీప్ బ్లూ, కాస్మిక్ ఆరెంజ్ రంగుల్లో ఈ ఫోన్లు లభించనున్నాయి. A19 ప్రో చిప్‌ను అమర్చారు. గత ఫోన్ల కంటే ఎక్కువగా స్క్రాచ్ రెసిస్టెంట్‌గా ఇవి పనిచేయనున్నట్లు కంపెనీ తెలిపింది. వెనకవైపు ట్రిపుల్ కెమెరా సిస్టమ్ ఇచ్చారు. మూడూ 48 ఎంపీ కెమెరాలే ఉన్నాయి. ఐఫోన్ లాంచ్ చేసిన మోడళ్లలో వెనక వైపు అన్ని కెమెరాలు ఒకే మెగాపిక్సల్స్ కలిగి ఉండడం ఇదే తొలిసారి. ఈ మూడు కెమెరాలు ఫ్యూజన్ టెక్నాలజీ ఆధారంగా పనిచేయనున్నాయి. సెల్ఫీల కోసం ముందు వైపు 18ఎంపీ కెమెరా ఇచ్చారు. గత ఫోన్లతో పోలిస్తే అధునాతన వీడియో రికార్డింగ్ ఫీచర్ ఇచ్చినట్లు కంపెనీ తెలిపింది. 17 ప్రో 512 జీబీ, 1టీబీ వేరియంట్లలో లభించనుండగా, 17 ప్రో మ్యాక్స్ 512 జీబీ, 1టీబీ, 2 టీబీ వేరియంట్లలోనూ లభించనుంది. ధరలు: ఐఫోన్ 17 ప్రో 256 జీబీ ధర రూ.1,34,900, ఐఫోన్ ప్రో మాక్స్ 256 జీబీ ధర రూ.1,49,900.

యాపిల్ వాచ్ సిరీస్ 11, ఎయిర్‌పాడ్స్ ప్రో3 యాపిల్ ఎస్ఈ 3 వాచ్‌లు

ఈ ఈవెంట్‌లో యాపిల్ వాచ్ సిరీస్ 11తో పాటు, ఎయిర్‌పాడ్స్ ప్రో3ను కంపెనీ పరిచయం చేసింది. 11 సిరీస్ వాచ్‌లు 5G సెల్యూలార్ టెక్నాలజీతో వస్తున్నట్లు యాపిల్ సీఈవో టిమ్‌కుక్ వెల్లడించారు. యాపిల్ 10 సిరీస్ వాచ్‌లతో పోలిస్తే సిరీస్ 11 వాచ్‌లు రెండు రెట్లు మరింత స్క్రాచ్ రిసిస్టెంట్‌గా ఉంటాయని వెల్లడించారు. అంతేకాకుండా ఇప్పటివరకు యాపిల్ వాచ్‌లలో ఇవే అత్యంత పలుచనివిగా పేర్కొన్నారు. యాపిల్ వాచ్ సిరీస్ 11లో అత్యంత అధునాతనమైన ఫీచర్లను కంపెనీ పరిచయం చేసింది. ఆరోగ్యానికి సంబంధించి పలు ఫీచర్లను జోడించింది. అధిక రక్తపోటును గుర్తించి వెంటనే అలర్ట్ చేయనున్నాయి. స్లీప్ స్కోర్, నిద్రించిన సమయం, ఎన్నిసార్లు మెలుకువ వచ్చింది, ప్రతి స్లీప్ స్టేజీలో ఎంత సమయం పడుకున్నామో వంటి ఫీచర్లు కొత్త వాచ్‌ల్లో ఉంటాయి. అంతేకాకుండా యాపిల్ వాచ్ ఎస్ఈ3ని కంపెనీ లాంచ్ చేసింది. ఇందులో ఎస్10 చిప్‌ను అమర్చారు. యాపిల్ వాచ్ అల్ట్రా 3లో శాటిలైట్ కనెక్టివిటీ సదుపాయం కల్పించారు. ఇందులో అత్యంత అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఉపయోగించినట్లు యాపిల్ ప్రకటించింది. ఇప్పటివరకు విడుదల చేసిన యాపిల్ వాచ్‌ల్లో.. ఇందులోనే అతిపెద్ద డిస్‌ప్లే ఇచ్చినట్లు పేర్కొంది. యాపిల్ వాచ్ సిరీస్ 11 ధర ఇండియాలో రూ.46,900గా, ఎస్ఈ3 ధర రూ.25,900గా నిర్ణయించారు



# మొదటి ఫీమేల్ సూపర్ హీరోగా గుర్తింపు.. ఎంతో గర్వంగా ఉంది: కల్యాణి ప్రియదర్శన్



**లోక చాప్టర్ 1:**

చంద్ర' (తెలుగులో కొత్త లోక) చిత్రంతో థియేటర్లలో కల్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు వసూలు చేస్తోంది. దీనిపై కల్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. "మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారు. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. 'లోక చాప్టర్ 1: చంద్ర' మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగింది" అని కల్యాణి ప్రియదర్శన్ చెప్పారు.'కిష్కింధపురి'.. ఇలా చేశారంటే ఇండస్ట్రీ వదిలి వెళ్లిపోతా: బెల్లంకొండ సాయి శ్రీనివాస్

**రూ.30 కోట్ల సినిమా.. రూ.200 కోట్లు వసూలు**

డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగో మలయాళ చిత్రంగా నిలిచిందని పేర్కొంది.

# నయనతార డాక్యుమెంటరీ వివాదం.. నిర్మాణ సంస్థకు మద్రాసు హైకోర్టు నోటీసులు



నయనతార వెడ్డింగ్ డాక్యుమెంటరీ పై వివాదం నెల కొన్న సంగతి తెలిసిందే. తమ అనుమతి లేకుండా ఆ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సన్నివేశాలు ప్రదర్శించడంపై నిర్మాణ సంస్థ 'ఏబీ ఇంటర్నేషనల్' మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఆ సన్నివేశాలను తొలగించాలని, రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ ప్రసారం అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది. 'చంద్రముఖి' ఫుటేజీని డాక్యుమెంటరీ నుంచి తొలగించాలని, ఇప్పటివరకూ స్ట్రీమింగ్ ద్వారా ఎంత ఆర్జించారో నిర్మాతలు వివరాలు సమర్పించాలంటూ ఆదేశించాలని ఏబీ ఇంటర్నేషనల్ కోరింది.నిన్న ఐశ్వర్యారాయ్.. నేడు అభిషేక్ బచ్చన్: దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన దంపతులుడైరెక్టర్ విఘ్నేశ్ శివన్‌తో జరిగిన నయనతార వివాహ వేడుకను 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్' టైటిల్‌తో ఓటీటీ సంస్థ 'నెట్‌ఫ్లిక్స్'లో గతేడాది విడుదల చేసింది. ఇందులో తాను నిర్మించిన 'నానుమ్ రౌడీదాన్' సినిమా సన్నివేశాలను అనుమతి లేకుండా ఉపయోగించారంటూ ధనుష్ ఇప్పటికే మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. పరిహారంగా రూ.10 కోట్లు డిమాండ్ చేశారు. ధనుష్‌దావాను సవాల్ చేస్తూ 'నెట్‌ఫ్లిక్స్' ఓ పిటిషన్‌ను దాఖలు చేసింది. దానిని హైకోర్టు కొట్టేసింది. 'చంద్రముఖి', 'నానుమ్ రౌడీదాన్'లో నయనతార నటించడం గమనార్హం.

# బాల్యం నేర్పించింది అదే!



"నేను బాల్యంలో పది పాఠశాలలు మారాను. అదే నాకు ఈరోజు ఎక్కడైన సర్దుకుపోయే సామర్థ్యాన్ని ఇచ్చింద"ని అంటోంది కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్. 'మేరే హస్బెండ్ కీ బీవీ' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రేక్షకుల్ని పలకరించిందీమె. ప్రస్తుతం అజయ్ దేవగణ్‌తో కలిసి 'దే దే ప్యార్ దే 2'తో బిజీగా గడుపుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ మాట్లాడుతూ.. "మాది ఆర్మీ నేపథ్యమున్న కుటుంబం. దీంతో చిన్నప్పుడు దాదాపు10 పాఠశాలలు మారాల్సి వచ్చింది. ఆ జీవితమే ఇప్పుడు సర్దుకుపోయే మనస్తత్వాన్ని, భిన్న సంస్కృతులున్న వ్యక్తులతో తొందరగా కలిసిపోయేలా చేసింది. సినిమా షూటింగ్ కోసం ఇంటికి దూరంగా ఉన్నప్పుడు కూడా.. కుటుంబం సభ్యులను మిస్ అవుతున్నట్లు అనిపించదు. ఎందుకంటే అన్ని విషయాల పట్ల బలంగా, ధైర్యంగా ఉండేలా బాల్యం నాకు నేర్పింద"ని చెప్పకొచ్చింది.

# తండ్రైన వరుణ్ తేజ్.. మగబిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి



నటుడు వరుణ్ తేజ్ తండ్రి అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు.

తాము తల్లిదండ్రులం కానున్నట్లు వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీలు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు.

నిన్న ఐశ్వర్యారాయ్.. నేడు అభిషేక్ బచ్చన్: దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన దంపతులు
లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు.

# విడుదలైతే పండగే



ఏటా తెలుగులో సంక్రాంతి సినిమాల సందడి పూర్తవుతుందో లేదో... ఆ వెంటనే తదుపరి ఏడాది పండగకి 'మేం వచ్చేస్తాం' అంటూ ప్రకటిస్తుంటారు చాలామంది నిర్మాతలు. తెలుగు చిత్ర పరిశ్రమలో సంక్రాంతికి ఉన్న ప్రాధాన్యం అలాంటిది. సినిమా పండగ వచ్చిందన్నట్టుగా థియేటర్లోకి వచ్చిన ప్రతి చిత్రాన్నీ చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు తెలుగు ప్రేక్షకులు. బాగున్న సినిమాల వసూళ్లకు ఆకాశమే హద్దు. అందుకే అగ్ర హీరో సినిమా... చిన్న హీరో సినిమా అనే తేడా లేకుండా అందరూ పండగ వైపే చూస్తుంటారు. అయితే ఎన్ని సినిమాలు పండగ కోసం కర్చీఫ్ వేసినా... తెరపైకి వచ్చేవి మాత్రం మూడు నాలుగే. అప్పటిదాకా బరిలోనే లేని సినిమాలు అనూహ్యంగా పండగకి తెరపై ప్రత్యక్షం అవుతుంటాయి. ఏటా జరిగే విచిత్రమే ఇది. ఈసారి కూడా సంక్రాంతి సినిమాల జాబితా పెరుగుతూనే ఉంది. మరి తెరపైకి వచ్చేవి ఏవన్నదే ఆసక్తికరం.

పెద్ద పండగగా భావించే సంక్రాంతికి నాలుగు సినిమాలొచ్చినా సరే... అన్నింటికీ ప్రేక్షకులు ఉంటారని ట్రేడ్ వర్గాలు నమ్ముతాయి. అందుకే



అగ్ర హీరోల సినిమాలు, చిన్న సినిమాలు, అనువాద చిత్రాలు అన్నీ కలుపుకుని నాలుగైదు సినిమాలు ప్రేక్షకుల ముందుకొస్తుంటాయి. అచ్చం అదే ఫార్మేట్‌లోనే 2026 సంక్రాంతి కోసం సినిమాలు సిద్ధమవుతున్నాయి.

**2026లోనూ అదే స్థాయిలో**

2025 సంక్రాంతికి సందడి చేసినవన్నీ అగ్ర హీరోల సినిమాలే. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్', బాలకృష్ణ 'డాకు మహారాజ్', వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది కూడా తారల మెరుపులు అదే స్థాయిలో ఉంటాయనే సంకేతాలు వస్తున్నాయి. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' సంక్రాంతికి వస్తున్నారు అంటూ ఇప్పటికే చిత్రబృందం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో చిరంజీవితోపాటు, మరో అగ్ర హీరో వెంకటేశ్ కూడా సందడి చేయబోతున్నారు. అక్టోబరులోపు చిత్రీకరణ



పూర్తవుతుందని సమాచారం.

బలమైన ప్రచారంతో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్రణాళికలు సిద్ధమైనట్టు సమాచారం. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన 'ది రాజాసాబ్' సంక్రాంతికే ప్రేక్షకుల ముందుకు రానుందని తాజాగా నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ ప్రకటించిన సంగతి తెలిసిందే. డిసెంబరు 5 అని ముందుగా అనుకున్నా, ఇప్పుడు పండగ లక్ష్యంగానే ముస్తాబవుతోందీ చిత్రం. రవితేజ కథానాయకుడిగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా కూడా సంక్రాంతికి రావడం పక్కా అని తెలుస్తోంది. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కావడంతో, ఇది సంక్రాంతికి సరైన సినిమా అని చిత్రవర్గాలు భావిస్తున్నాయి. సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

**అందరికంటే ముందే...**

నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా తెరకెక్కు



తున్న 'అనగనగా ఒక రాజు' సినిమా ఇప్పుడు రేసులో ఉన్న అన్ని సినిమాలకంటే ముందే, సంక్రాంతి బెర్త్‌ని ఖరారు చేసుకుంది. మారి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. జనవరి 14న అంటూ ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించింది. నవీన్ పొలిశెట్టి మార్క్ వినోదంతో రూపొందుతున్న చిత్రమిది. రాజుగారి పెళ్లి చుట్టూ సాగే హంగామా ఇందులో కీలకమని ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చాటుతున్నాయి. ఈ సినిమాతోపాటు, యువ హీరోల సినిమాలు మరికొన్ని పండగ బరిపై దృష్టిపెట్టినట్టు తెలుస్తోంది.

**పొరుగు భాష నుంచి...**

ఈసారి పండగకి సందడి చేయనున్న అనువాద చిత్రం విజయ్ కథానాయకుడిగా నటిస్తున్న 'జన నాయకుడు'. హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. పూజాహెగ్డే కథానాయిక. బాబీ దేవోల్ ముఖ్యభూమిక పోషిస్తున్నారు. మన 'భగవంత్ కేసరి' కథని స్ఫూర్తిగా తీసుకొని, విజయ్ ఇమేజ్‌కి తగ్గట్టుగా మార్చి రూపొందిస్తున్నట్టు సమాచారం. జనవరి 9న ఈ చిత్రం విడుదల ఖరారైంది.

సంక్రాంతి సినిమాల విడుదలలపై చివరి



వరకూ ఉత్కంఠ కొనసాగుతూ ఉంటుంది. ఎంత ముందుగా ప్రకటించినా కొన్ని సినిమాల చిత్రీకరణలు అనుకున్న సమయానికి పూర్తి కావు. విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమున్న సినిమాలైతే ఇంకా కష్టం. కొన్నిసార్లు చిత్ర పరిశ్రమలో వాతావరణం కూడా ప్రభావం చూపిస్తుంటుంది. ఇటీవల జరిగిన కార్మికుల సమ్మెతో చిత్రీకరణలు నిలిచిపోవడంతో సంక్రాంతి లక్ష్యంగా చేసుకున్న సినిమాలన్నీ డైలమాలో పడిన విషయం తెలిసిందే.

చివరికి సమ్మె విరమణతో మళ్లీ సినిమాలన్నీ పట్టాలెక్కాయి. కొన్నిసార్లేమో పోటీ ఎక్కువైతే వసూళ్లపై ప్రభావం ఉంటుందని హీరోలు, దర్శకనిర్మాతలు రాజీపడుతూ వెనక్కి తగ్గుతుంటారు. మొన్నటివరకూ 'అఖండ 2' కూడా సంక్రాంతి సినిమానే అనే ప్రచారం సాగింది. కానీ ఇప్పుడు ఆ సినిమా విడుదల డిసెంబరులో ఖాయమైనట్టు సమాచారం. మొత్తంగా డిసెంబరు చివరి వారంలోనే సంక్రాంతి సినిమాలపై పూర్తిస్థాయి స్పష్టత వచ్చే అవకాశం ఉంటుంది.

## ఆ గాయం బాధ వర్ణనాతీతం.. నా కెరీర్‌ను ముగించాల్సిన పరిస్థితి : శ్రేయస్ అయ్యర్



ఐపీఎల్‌లో అత్యుత్తమ సారథిగా నిరూపించుకున్న శ్రేయస్ అయ్యర్‌కు భారత జట్టులో అవకాశాలు తక్కువగానే వస్తున్నాయి. తాజాగా ఆసియా కప్ జట్టులోకి తీసుకోని మేనేజ్‌మెంట్ భారత్ A జట్టుకు కెప్టెన్‌ను చేసింది. ఆస్ట్రేలియాతో అనధికారిక టెస్టులు, వన్డేలను భారత్ A ఆడనుంది. ఈక్రమంలో ఇటీవల ఇంటర్వ్యూల్లో తన ప్రదర్శనపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన శ్రేయస్.. ఒకదశలో గాయం కారణంగా కెరీర్‌ను అర్ధంతరంగా ముగించే పరిస్థితి ఎదురైందని పేర్కొన్నాడు. 2023లో వెన్నునొప్పి సమస్యతో తీవ్రంగా బాధపడినట్లు శ్రేయస్ తెలిపాడు.

ఇప్పటికీ అదే నమ్మకమా? బ్యాటింగ్‌లో ఆ ఇద్దరు 'ఐస్ & ఫైర్'!

"నేను నొప్పిని అధిగమించిన ఆ దశలో నాకు ఎదురైన బాధను ఎవరూ అర్థం చేసుకోలేరు. ఒక కాలు పక్షవాతంతో పడిపోయినట్లు అనిపించింది. వెన్నెముకకు సర్జరీ చేయించుకొని ఇప్పటికీ ఓ రాడ్‌తో నెట్టుకొస్తున్నా. కానీ, సయాటికా నెర్వ్ తీవ్రంగా ఇబ్బందిపెట్టింది. ఆ నొప్పిని తట్టుకోవడం నావల్ల కాలేదు. నా పాదం చిటికెన వేలు వరకూ నొప్పి వ్యాపించింది. నా కెరీర్ ముగిసిపోయిందేమో అనిపించింది. ఆ తర్వాత సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయా. కానీ, బయట ప్రజలు మాత్రం అథ్లెట్లను రోబోలుగా చూస్తారు. ప్రతి మ్యాచ్‌లోనూ గొప్ప ప్రదర్శన ఇవ్వాలని కోరుకుంటారు. దానివెనక ఎంతటి కష్టం అనుభవిస్తామో వారికి తెలియదు" అని శ్రేయస్ వ్యాఖ్యానించాడు.

నిత్యం శ్రమిస్తూనే ఉంటా..

ఆసియా కప్ స్క్వాడ్‌కు ఎంపిక కాకపోవడంపై శ్రేయస్ స్పందించాడు. "నేను ఎప్పుడైనా సరే నా నియంత్రణలో ఉన్నవాటి పైనే దృష్టిపెడతా. నిరంతరం శ్రమిస్తూనే ఉంటా. నా నైపుణ్యాలను మెరుగుపర్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. ఎప్పుడు అవకాశం వచ్చినా రెండు చేతులతో అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉంటా. కెప్టెన్‌గా నాకు గౌరవం ఉంటేనే కొనసాగుతా. లేకపోతే అక్కడ ఉండలేను. ఐపీఎల్‌లో పంజాబ్ జట్టులో నాకెంతో సౌకర్యంగా ఉంది. నాకు అవసరమైన మద్దతు దక్కింది" అని శ్రేయస్ తెలిపాడు.

## క్వార్టర్స్‌లో నిఖత్



వర్‌పూల్: రెండు సార్లు ఛాంపియన్ నిఖత్ జరీన్ ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించింది. మంగళవారం 51కేజీ ప్రిక్వార్టర్స్‌లో ఆమె 50తో జపాన్ బాక్సర్ యునా నిషినకపై విజయం సాధించింది. మ్యాచ్‌లో నిఖత్ గట్టి పోటీని ఎదుర్కొంది. నిషినక పదేపదే పట్టుకుంటూ నిఖత్‌ను ఇబ్బందిపెట్టింది. ఎక్కువగా పట్టుకోవడంతో నిషినకకు రెండు పాయింట్ల కోత కూడా పడింది. బౌట్ ఆరంభంలో నిఖత్ కొన్ని పంచ్‌లు విజయవంతంగా విసిరింది. అయితే జపాన్ బాక్సరే మొదటి రౌండ్లో 32తో ఆధిక్యంలో నిలిచింది. రెండో రౌండ్లో నిఖత్ స్పష్టమైన పంచ్‌లు విసరగా.. నిషినక ఆమె మెడచుట్టూ చేయి వేసి కదలకుండా ఉంచడానికి ప్రయత్నించింది. కానీ చురుకుగా కదిలిన నిఖత్.. పదునైన పంచ్‌లు విసిరి ఆ రౌండ్లో 41తో నిలిచింది. ఆఖరి రౌండ్లోనూ ఇదే ఆటతీరు కొనసాగింది. ప్రత్యర్థికి ఎలాంటి అవకాశమివ్వకుండా నిఖత్ ఆధిక్యాన్ని నిలబెట్టుకుని ఆ రౌండ్లోనూ పైచేయి సాధించింది. అయిదుగురు జడ్జిల ఏకగ్రీవ నిర్ణయంతో ఆమె విజేతగా నిలిచింది. నిఖత్ క్వార్టర్స్‌లో రెండు సార్లు ఒలింపిక్ రజత పతక విజేత బుసె నాజ్ కకిరొగ్లు (తుర్కియే)తో తలపడుతుంది. మరో భారత బాక్సర్ మీనాక్షి (48కేజీ) కూడా క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టింది. ప్రిక్వార్టర్స్‌లో ఆమె 50తో వాంగ్ క్విపింగ్ (చైనా)పై నెగ్గింది.

# శ్రీకాంత్ క్వాలిఫయింగ్‌లోనే..



### సాత్విక్ జంట ముందంజ హాంకాంగ్ ఓపెన్

హాంకాంగ్: మాజీ ప్రపంచ నంబర్‌వన్ కిదాంబి శ్రీకాంత్‌కు షాక్. గత కొంతకాలంగా ఫామ్ కోల్పోయి ర్యాంకుల్లో పడిపోయిన అతడు.. హాంకాంగ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో కనీసం మెయిన్ డ్రాకు అర్హత సాధించలేకపోయాడు. పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్ తొలి రౌండ్లో 2628, 1321తో తరుణ్ మన్నేపల్లి చేతిలో కంగుతిన్నాడు. ఆ తర్వాతి మ్యాచ్‌లో తరుణ్ ఓడిపోయాడు. రెండో రౌండ్లో 2123, 1321, 1821తో జస్టిన్ హో (మలేసియా)కు తలొంచాడు. కిరణ్ జార్జ్ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. తాజాగా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన సాత్విక్ సాయిరాజ్‌చిరాగ్ శెట్టి జంట శుభారంభం చేసింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాత్విక్ ద్వయం 2113, 1821, 2110తో చి సియాంగ్‌వాంగ్ లిన్ (తైవాన్) జోడీని ఓడించింది.

## ఆ అయిదు సిక్స్‌లు.. ఏడడుగుల వైపు నడిపించాయి'



టీమ్‌ఇండియా బ్యాటర్ రింకుసింగ్ అనగానే పవర్ ఫుల్ హిట్టింగ్ మనకు గుర్తుకు వస్తుంది. ముఖ్యంగా ఐపీఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రింకు చివరి ఓవర్‌లో అద్భుతమే చేశాడు. అయిదు బంతులకు 28 పరుగులు అవసరమైన స్థితిలో.. యశ్‌దయాల్ బౌలింగ్‌లో వరుసగా ఐదు సిక్స్‌లు బాదాడు. ఈ సంచలన ఇన్నింగ్స్‌తో అతడు కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టును గెలిపించిన వైనం ఇప్పటికీ క్రికెట్ అభిమానుల కళ్లముందు మెదులుతుంది. ఈ ఇన్నింగ్స్ తర్వాతే రింకుకు జాతీయ జట్టులో స్థానం దక్కింది. అంతే కాదు.. ఈ అయిదు సిక్స్‌ల వల్లే తన కాబోయే శ్రీమతి ప్రియ సరోజ్‌తో అతడి బంధం బలపడింది! ఈ విషయాన్ని ఇటీవల అతడు ఓ యూట్యూబ్ ఛానల్‌లో పంచుకున్నాడు. ప్రియ సరోజ్ లోక్‌సభ సభ్యురాలు. లఖ్‌నవూలో ఈ ఏడాది జూన్ 8న వీరిద్దరికీ నిశ్చితార్థం జరిగింది. వీరి వివాహం నవంబర్ 18న వారణాసిలో సంప్రదాయబద్ధంగా జరగనుంది.

సమరానికి సన్నాహం

'ప్రియ ఫోన్‌లో మాట్లాడుతూ భావోద్వేగానికి గురై ఏడ్చేసింది. నా జీవితంలో ఆ రోజు ఎంతో ప్రత్యేకం. నేను కొట్టిన ఆ సిక్సర్ల వల్లే.. నా గురించి జనాలకు తెలిసింది. ఆ ఇన్నింగ్స్ నా కెరీర్‌తోపాటు, నా వివాహానికీ సాయం చేసింది. నిజానికి ఆ సమయంలో ప్రియ వాళ్ల నాన్నకు నేను ఎవరో తెలియదు. ఆయనకు క్రికెట్ అంటే ఆసక్తి కూడా లేదు' అని రింకు సింగ్.. అప్పటి సంగతులను గుర్తు చేసుకున్నాడు. ఆ అయిదు సిక్స్‌లతో తాను రాత్రికి రాత్రే సెలబ్రిటీని అయ్యానని రింకు ఆనందం వ్యక్తం చేశాడు. 'ఆ క్షణం నా జీవితాన్ని మార్చివేసింది. నేను పడిన కష్టానికి ఆ మ్యాచ్ రూపంలో నాకు ప్రతిఫలం దక్కింది. నా అభిమానులు, ఇన్‌స్టా ఫాలోవర్ల సంఖ్య ఆ అయిదు సిక్స్‌లతోనే పెరిగింది. రాత్రికి రాత్రే ప్రతిదీ మారిపోయింది' అని పేర్కొన్నాడు. రింకు సింగ్ కొంతకాలంగా ఫామ్‌లో లేడు. ఐపీఎల్ 2025లోనూ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. అయినప్పటికీ ఆసియా కప్ 15 మంది సభ్యుల టీమ్‌ఇండియా స్క్వాడ్‌లో స్థానం సంపాదించుకున్నాడు. నేడు టీమ్‌ఇండియా.. గ్రూప్ స్టేజీలో తన తొలి మ్యాచ్‌ను యూఏఈతో ఆడనుంది.

# టీమ్‌ఇండియాలో గేమ్ ఛేంజర్ అతడే:

## ఫైనల్ XIపై మోర్నీ మోర్కెల్ హింట్

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమ్‌ఇండియా తొలి మ్యాచ్‌కు సిద్ధమైంది. దుబాయ్ వేదికగా ఇవాళ రాత్రి 8 గంటలకు యూఏఈతో తలపడనుంది. దాయాదుల పోరుకు ముందు (సెప్టెంబర్ 14) సన్నాహకంగా వాడుకోవాలని చూస్తోన్న భారత్‌కు తుది జట్టు ఎంపిక కత్తిమీదసామే. స్పిన్‌తోపాటు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే దుబాయ్ పిచ్ ఈసారి ఎలా స్పందిస్తుందోనన్నది ఆసక్తికరంగా మారింది. ఈ టోర్నీలో గేమ్ ఛేంజర్‌గా మారే ప్లేయర్ ఎవరనేది బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వెల్లడించాడు. టీమ్‌ఇండియా ఫైనల్ XIపై హింట్ ఇచ్చాడు.

సమరానికి సన్నాహం

"ఛాంపియన్స్ ట్రోఫీ ఆడిన దానికి.. ఇప్పటికి పిచ్ స్పందించే తీరు మారిపోయే అవకాశం ఉంది. ఇక్కడ చాలా మ్యాచులు కూడా ఆడినట్లు అనిపిస్తోంది. మ్యాచ్‌కు ముందు పిచ్ సర్ఫేస్ చూసి ఓ అంచనాకు వస్తాం. ఇప్పటికైతే కొద్దిగా పచ్చిక ఉందని అనిపిస్తోంది. తొలి మ్యాచ్‌లో ఎలా బరిలోకి దిగాలో ఓ స్పష్టమైన ఆలోచనతోనే ఉన్నాం. అన్ని విభాగాలను కవర్ చేసేలా తుది జట్టు ఉండనుంది. అదనంగా పేసర్‌నా? లేకపోతే స్పిన్నర్‌నా అనేది మ్యాచ్‌కు ముందు నిర్ణయిస్తాం. అయితే, ఈ ఆసియా కప్‌లో గేమ్ ఛేంజర్ అంటే మాత్రం కుల్‌దీప్ యాదవ్ పేరు చెబుతా. తన కెరీర్‌లో ఎన్నో ఓవర్లు వేశాడు. టీ20లకు ఎలా సన్నద్ధం కావాలో అతడికి బాగా తెలుసు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కుల్‌దీప్ స్పెషల్ బౌలర్. అయితే, మన చేతుల్లో ఏముందో దానినే నియంత్రించగలం. ప్రొఫెషనల్ అథ్లెట్. ఇంగ్లాండ్ పర్యటనలో అవకాశం రాకపోయినా సరే అతడి యాటిట్యూడ్ మాత్రం అలానే ఉంది. ఎప్పుడు ఛాన్స్ వచ్చినా నిరూపించుకొనేందుకు సిద్ధంగా ఉన్నాడు" అని మోర్నీ వ్యాఖ్యానించాడు.

ముగ్గురు స్పిన్నర్లతోనేనా?

మోర్నీ మోర్కెల్ వ్యాఖ్యలను బట్టి తుది జట్టులో ముగ్గురు స్పిన్నర్లకు చోటు ఇవ్వడం ఖాయంగానే కనిపిస్తోంది. స్పిన్ ఆల్‌రౌండర్ కోటాలో అక్షర్ పటేల్ ఉండగా.. వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్‌ను తీసుకొనే అవకాశాలు ఎక్కువేనని క్రికెట్ వర్గాల విశ్లేషణ. దీంతో జస్‌ప్రీత్ బుమ్రాతోపాటు అర్ష్‌దీప్ లేదా హర్షిత్ రాణాలో ఒకరిని మాత్రమే తుది జట్టులో ఆడించే అవకాశం. పేస్ ఆల్‌రౌండర్‌గా ఎలానూ హార్దిక్ పాండ్య ఉండనే ఉన్నాడు. అప్పుడు నలుగురు బౌలర్లు.. ఇద్దరు ఆల్‌రౌండర్లతోపాటు మరో ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లను తీసుకొనే వెసులుబాటు టీమ్‌ఇండియాకు



### ఆసియాకప్‌లో పోటీ ఉంటుందా.. దక్షిణాఫ్రికానైనా

## చేరిస్తే బాగుండేది: అశ్విన్



ఆసియా కప్ 2025 ఎడిషన్ మొదలైంది. తొలి మ్యాచ్‌లో హాంకాంగ్‌పై అఫ్గానిస్థాన్ భారీ విజయం సాధించింది. అయితే, ఈ టోర్నీపై భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అసలుసిసలైన పోటీ ఎక్కడ? అంటూ ప్రశ్నించాడు. ఆసియా కప్ ప్రమాణాలు పడిపోతున్నాయంటూ అశ్విన్ వ్యాఖ్యానించాడు. టీ20 ప్రపంచకప్ 2026కు సన్నాహకంగా ఈ ఆసియా కప్‌ను అనుకోవడం సరైంది కాదని పేర్కొన్నాడు. ఆసియా కప్‌లో కనీసం భారత్ A జట్టును లేదా సౌతాఫ్రికానైనా జత చేస్తే బాగుండేదని సూచించాడు.

ఇప్పటికీ అదే నమ్మకమా? బ్యాటింగ్‌లో ఆ ఇద్దరు 'ఐస్ & ఫైర్'!

''ఆసియా కప్ టోర్నీని మరింత ఆసక్తికరంగా మార్చాలంటే చాలా మార్పులు చేయాలి. ఈ ఎడిషన్‌లో దక్షిణాఫ్రికాను చేర్చి ఆఫ్రోఆసియా కప్‌గా నిర్వహిస్తే బాగుండేది. కనీసం భారత్ A టీమ్‌ను అదనంగా బరిలోకి దింపినా పోటీ బాగుంటుంది. బంగ్లాదేశ్ గురించి ఎక్కువగా మాట్లాడలేం. ఆ జట్టులో పెద్దగా ఏమీ లేదు. ఇతర జట్ల సంగతి సరేసరి. ఇవన్నీ భారత్‌కు ఎలాంటి పోటీనివ్వగలవు? చాలామంది అనుకున్నట్లుగా వచ్చే ఏడాది పొట్టి కప్ కోసం సన్నద్ధమయ్యేందుకు ఈ టోర్నీ కీలకం కాదు. ఇందులో పెద్ద పోటీనే ఉండదు. అఫ్గానిస్థాన్ బౌలింగ్‌ను చూశాక నాకు అదే అనిపించింది. ఒకవేళ భారత్‌తో మ్యాచ్‌లో 170+ పరుగుల లక్ష్యం ఎదురైతే అఫ్గాన్ ఛేదించగలదా? అసాధ్యం అనుకుంటున్నా. టీమ్‌ఇండియాను ఓడించాలంటే ఏ జట్టుకైనా ఆ రోజు బాగా కలిసిరావాలి. టీ20ల్లో చివరివరకూ థ్రిల్లింగ్‌గా జరుగుతాయి. కానీ, ఆసియా కప్‌లోనూ భారత్ మ్యాచులు ఏకపక్షమే'' అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

టీమ్‌ఇండియానే ఫేవరెట్: ఉతప్ప

చిన్న జట్టుతో మ్యాచ్‌నైనా సరే తేలిగ్గా తీసుకోవద్దని టీమ్‌ఇండియాకు రాబిన్ ఉతప్ప సూచించాడు. ''ఆసియా కప్‌లో ప్రతి మ్యాచ్ కీలకమే. చిన్న జట్లే కదా అని తేలిగ్గా తీసుకోకూడదు. మంచి ప్లేయర్లూ కొన్నిసార్లు నెమ్మదించే ఆస్కారం ఉంది. మనం ఆధిపత్యం ప్రదర్శిస్తాం కదా.. కాస్త రిలాక్స్ అవుదామని ఎప్పుడూ అనుకోకూడదు. ఇప్పుడు జట్టులో ఆరోగ్యకరమైన పోటీ ఉంది. ఇందులోనుంచే రాబోయే టీ20 ప్రపంచకప్‌లో ఆడేందుకు అవకాశం ఉంది. జట్టు వాతావరణాన్ని ప్రశాంతంగా ఉంచాలి'' అని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప తెలిపాడు.

ఆప్షనల్ ట్రైనింగ్‌కు ఆ ఇద్దరూ దూరం..

ఇవాళ యూఏఈతో భారత్ తలపడనుంది. మంగళవారం టీమ్‌ఇండియా ప్లేయర్లకు ఆప్షనల్ ట్రైనింగ్ సెషన్ జరిగింది. ఇందులో పాల్గొనడం ఆటగాళ్ల ఇష్టం. జస్‌ప్రీత్ బుమ్రా, సంజుశాంసన్ మిస్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. హర్షిత్ రాణా కూడా బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. మరోవైపు ఓపెనర్లుగా వస్తారని భావిస్తున్న శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ నెట్స్‌లో చెమటోడ్చారు. స్థానిక నెట్ బౌలర్ వేసిన బంతిని ఎదుర్కోబోయి గిల్ క్లీన్‌బౌల్డ్ అయినట్లు సమాచారం. అభిషేక్ తన దూకుడును కొనసాగిస్తూ.. సిక్స్‌లు ప్రాక్టీస్ చేశాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. సుమారుగా 30 సిక్స్‌ల వరకూ బాదినట్లు తెలుస్తోంది.

## ఇప్పటికీ అదే నమ్మకమా? బ్యాటింగ్‌లో ఆ ఇద్దరు 'ఐస్ AND ఫైర్'!

ఆసియా కప్‌లో భారత ఓపెనింగ్ జోడీపై రకరకాల కథనాలు వెలువడుతున్నాయి. అభిషేక్ శర్మతో ఎవరు ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారనేది అధికారికంగా ఇప్పుడే తెలియదు. కానీ, క్రికెట్ విశ్లేషకులు మాత్రం సంజుశాంసన్ కాకుండా శుభ్‌మన్ గిల్‌తోనే ఓపెనింగ్ చేయించడం ఖాయమంటూ అంచనాకు వచ్చారు. వీరిద్దరి స్నేహం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. పంజాబ్ మాజీ క్రికెటర్ అరుణ్ బేడీ ఈ ఇద్దరిని చిన్నప్పటినుంచి ప్రత్యక్షంగా చూశారు. 'మంచు మంట', 'ప్రశాంతత సైతాన్' అంటూ వారి ఆటపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఒకరు అలా.. మరొకరు ఇలా

అండర్14 నుంచే గిల్ అభిషేక్ కలిసి ఓపెనింగ్ చేసేవారని అరుణ్ బేడి తెలిపారు. ''వీరిలో ఒకరు చాలా సిగ్గరి కాగా.. మరొకరు కొంటెగా ఉండే వ్యక్తి. ఇప్పటికీ అలానే ఉండటం ఆశ్చర్యమేస్తోంది. గిల్ ప్రశాంతంగా ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తాడు. అభిషేక్ ప్రత్యర్థిపై సైతాన్‌లా విరుచుకుపడతాడు. అండర్ 14 ప్లేయర్ల కోసం ధ్రువ్ పండోవ్ ట్రోఫీ ఉండేది. నార్త్‌జోన్ టీమ్‌లు తలపడేవి. వారిద్దరూ నా కోచింగ్‌లోనే తొలిసారి ఆడారు. అభిషేక్ కెప్టెన్ కాగా.. శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్. హిమాచల్ ప్రదేశ్‌లో ఆ టోర్నీ జరిగింది. అభిషేక్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఫైనల్‌లో దిల్లీని ఓడించి పంజాబ్ విజేతగా అవతరించింది'' అని తెలిపారు.

అప్పుడు మేం ఓడిపోతామని అనిపించింది..

''లీగ్ స్టేజ్‌లో హిమాచల్ ప్రదేశ్‌తో మ్యాచ్‌లో మేం ఒక దశలో ఓడిపోతామని అనుకున్నాం. అది రెండు రోజుల మ్యాచ్. హిమాచల్ 10 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కించుకుంది. ఇంకా చేతిలో ఐదు వికెట్లు ఉన్నాయి. అప్పటికీ రెండో రోజు టీ బ్రేక్‌కు చేరువగా ఉన్నాం. ఇందులో మనం ఓడిపోతున్నాం అని మావాళ్లతో అన్నా. అయితే, టీ బ్రేక్ తర్వాత నా దగ్గరకు వచ్చిన ఆటగాళ్లు ఇప్పుడు చెప్పండి.. మనం ఎలా ఓడిపోతాం? అని అడిగారు. ఆ తర్వాత టీ బ్రేక్ ముగిసింది. తొలి ఓవర్‌లోనే అభిషేక్ ఓ వికెట్ తీశాడు. పంజాబ్ కుర్రాళ్లు చాలా దూకుడుగా ఆడారు. ఫీల్డింగ్‌లోనూ మెరిశారు. హిమాచల్ మిగతా బ్యాటర్లను త్వరగా ఔట్ చేశారు. చివరికి మా టార్గెట్ 90 పరుగులు. లక్ష్యఛేదనకు 10 ఓవర్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. డ్రా అయినా సరే మేం ఓడిపోయినట్లే. కానీ, గిల్ అభిషేక్ కేవలం ఏడు ఓవర్లలోనే ముగించారు. ఆ చిన్న వయసులోనే వారు ఇలాంటి ఆలోచనతో ఉండటం నన్ను సంభ్రమాశ్చర్యానికి గురి చేసింది. నేను ఆ రోజే వారిద్దరి తండ్రులకు చెప్పా.. ఎప్పటికైనా టీమ్‌ఇండియాకు ఆడతారని. ఇద్దరూ కెప్టెన్లు కూడా అవుతారని అంచనా వేశా. ఇప్పటికే గిల్ సాధించాడు. కపిల్ దేవ్‌కు కోచ్‌గా వ్యవహరించిన దేశ్ ప్రేమ్ ఆజాద్ కూడా చివరి రోజుల్లో ఈ యువ క్రికెటర్ల గురించి అన్న మాటలు ఇప్పటికీ నాకు గుర్తు. ఆ ఆశీస్సులను ఎప్పటికీ మరిచిపోలేం'' అని అరుణ్ బేడీ వెల్లడించారు.

నా బ్యాట్‌తోనే అభిషేక్ తొలి సెంచరీ: గిల్

అంతర్జాతీయ టీ20ల్లో అభిషేక్ శర్మ తన తొలి సెంచరీని 2024లో జింబాబ్వేపై చేశాడు. అప్పుడు తన బ్యాట్‌ను అభిషేక్ ఉపయోగించాడని ఓ ఇంటర్వ్యూలో గిల్ తెలిపాడు. ''ఇది అండర్ 16 రోజుల నుంచే మొదలైంది. నా బ్యాట్‌తోనే అభిషేక్ మ్యాచ్‌లో ఆడేవాడు. మళ్లీ నా బ్యాట్‌ను ఇచ్చేయమని అడిగేవాడిని. దానికోసం చిన్నపాటి యుద్ధమే జరిగేది. అయితే, ఎప్పుడు బ్యాట్ అడిగినా ఇచ్చేవాడిని. దాంతో చాలా పరుగులు చేసేవాడు. అండర్19 వరకూ మేమిద్దరం ప్రతి మ్యాచ్‌కు ముందు పిజ్జా తినేవాళ్లం. ఆ తర్వాత పరుగులు చేసేవాళ్లం. 'పిజ్జా తిను. పరుగులు చెయ్' అనేది మూఢనమ్మకంగా మారిపోయింది'' అని గిల్ వెల్లడించాడు. ఆ రోజులను గుర్తుచేసుకున్న బేడీ స్పందిస్తూ.. 'సార్, అభిషేక్ నా బ్యాట్‌తోనే చాలా పరుగులు చేశాడు. అవన్నీ నా పేరు మీదనే కౌంట్ చేయండి. అతడి సొంత బ్యాట్‌తో ఎప్పుడూ పరుగులు చేయలేదు' అని గిల్ నాతో అనేవాడు. వీరిద్దరూ బ్యాటింగ్‌లో మంచుమంట మాదిరిగా ఉండేవాళ్లు. ఒకరి ఆటను మరొకరు బాగా అర్థం చేసుకుంటారు. ఇప్పుడీ స్థాయికి చేరుకోవడం నన్నేమీ ఆశ్చర్యపరచలేదు'' అని బేడీ వ్యాఖ్యానించారు.

ఇదీ వారి ఫ్రెండ్‌షిప్..

తన గురించి బాగా తెలిసిన వ్యక్తి ఎవరు అనే ప్రశ్నకు శుభ్‌మన్ గిల్ ఇచ్చే సమాధానం అభిషేక్ శర్మ. వీరిద్దరూ అండర్ 14 నుంచే కలిసిమెలిసి ఆడారు. ఇప్పటికీ అదే స్నేహబంధం కొనసాగించడం గమనార్హం. రెండు రోజుల కిందట శుభ్‌మన్ గిల్ 26వ ఏడాదిలోకి అడుగుపెట్టాడు. ఆ సందర్భంగా గిల్‌కు ఎర్రటి రోజాను అభిషేక్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లోనూ గిల్‌ను అభిషేక్ వదల్లేదు. 'ఫ్యాన్స్ నీ గర్ల్‌ఫ్రెండ్ గురించి అడుగుతున్నారు?' అని పోస్టు పెట్టాడు. దానికి సరదాగా స్పందిస్తూ 'నీ వాయిస్ బ్రేక్ అవుతుంది' అంటూ రిప్లయ్ ఇచ్చాడు. 'ఇప్పుడు నిజంగానే వినలేవులే' అంటూ పేర్కొన్నాడు.

